ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74803
Office — 72244

ఉదయం ★★ Regd.A-309

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.27.00	28.00	36.00
అర్ధసంవత్సరానికి	రు.14.00	15.00	19.00
మూడు నెలలకు	రు. 7.00	8.00	10.00
ఒక నెలకు	రు. 2.35	—	—

వివరాలకు→ జనరల్ మేనేజర్ ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

డిస్‌ప్లే 99 అంగుళాలకు కాలం అం॥కి 4.00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు " 3.00
కమేషి. ఆంధ్రభూ. రోజు వోటీసులు " 6.00
కంపెనీ అధ్యక్షుల సమాచారాలు " 4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్ ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (ఆం.ప్ర.) ← వివరాలకు

సంపుటి 4 : సంచిక 328 * సికిందరాబాద్ 29-1964 బుధవారం * 6 పేజీలు 7 పైసలు

నగరంలోని చిల్లర దుకాణాలలో బియ్యం దొరకని పరిస్థితి

మంత్రి ఉత్తర్వులపై టోకు వర్తకులు అమ్మకం నిలిపి వేసిన పరిస్థితి

మార్కెట్‌లో అరాజకం తొలగించడానికి చర్య గైకొన్నట్టు శ్రీ బలరామిరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1

"అమ్మడానికి మావద్ద బియ్యం లేవు" అనే సమాధానమే నగరంలో ప్రతి చిల్లరదుకాణంలో వినిపించగా, లక్షలాది మందికి వేతనాలు లభించే 1వ తేదీ అయిన నేటి రోజున తిండి గింజలు కొనుక్కొనడానికై వెళ్ళిన వారంతా రిక్తహస్తులై నిరాశతో ఇళ్ళకు తిరిగి వెళ్ళవలసివచ్చింది.

జంటనగరాలలోని రెండువేల చిల్లర దుకాణాలకు బియ్యం సరఫరాచేసే బాధ్యతను స్వీకరించిన హైదరాబాద్ సికిందరాబాద్ టోకువర్తకుల సంఘం వారు నేడు తమకు బియ్యం అమ్మడానికి నిరాకరించినట్టు చిల్లరవర్తకులు పేర్కొంటున్నారు.

మంత్రిగారి ఉత్తర్వేనట

ఉస్మాన్‌గంజ్‌లోని టోకువర్తకుల కేంద్రడిపోద్వారంలో పెట్టిన బోర్డుపై "గౌరవనీయులైన ఆహారశాఖమంత్రి వారి ఆజ్ఞానుసారం ఈ రోజు బియ్యం ఇవ్వబడవు" అనే విషయం ఇంగ్లీషు, తెలుగు భాషలలో లిఖించబడి ఉన్నది.

అమ్మకం నిలుపుదలకు ఆదేశించినట్టు మంత్రిగారి ధ్రువీకరణ

అమ్మకం నిలిపివేయ వలసిందిగా టోకు వర్తకుల సంఘానికి ఉత్తర్వు జారీ చేసినట్టు ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ధ్రువీకరించారు.

బియ్యం టోకు, చిల్లర మార్కెట్ యీ నెలకొన్న "అరాజక పరిస్థితుల" వల్ల ప్రభుత్వం ఈ చర్య గైకొనవలసి వచ్చిందని మంత్రి అన్నారు. గత ఐదు రోజులలోను 1500 బస్తాల బియ్యాన్ని టోకు వర్తకుల సంఘం ద్వారా జారీ చేయడం జరిగిందనీ, అయితే ఈ బియ్యం అంతా ఎటుపోయిందో తెలియడంలేదు దని, కంట్రోలు ధరలకు బియ్యం దొరకడంలేదనే ప్రజల ఫిర్యాదులు అధికమై నాయనీ మంత్రి వివరించారు.

ప్రభుత్వమే చిల్లర వర్తకం చేపట్టగలదని హెచ్చరిక

చిల్లర వర్తకుల సంఖ్య 200కు తగ్గించవలసిందిగా టోకు వర్తకుల సంఘాన్ని తాను కోరానని, రేపటిలోగా చిల్లర వర్తకం ఏర్పాట్లను సంఘం చక్కబరచలేక పోతే ప్రభుత్వమే దుకాణాలు నెలకొల్పి నిర్ణీత ధరలకు బియ్యం విక్రయించగలదనీ ఆయన స్పష్టపరిచారు.

వివిధ ప్రాంతాలలో డిపోల ఏర్పాటుకు సంఘం సన్నాహాలు

ఉస్మాన్‌గంజ్‌లోని కేంద్ర డిపోవద్ద తనకు తెలియకుండానే మంత్రిగారి ఆజ్ఞను బోర్డుపై రాసారనీ, తనకు ఆ విషయం తెలిసినవెంటనే దానిని తొలగించవేసానని టోకు వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ గుప్త వివరించారు. చిల్లరవర్తకుల సంఖ్యను తగ్గించవలసిందన్న మంత్రి ఆదేశాన్ని అమలుపరచేందుకై నేడు కొంత సేపు చిల్లర వర్తకులకు బియ్యం అమ్మకాన్ని నిలిపివేయడం జరిగిందనిఆయన వివరించారు. సంఘం ప్రతినిధులు నగరంలోని వివిధ ప్రాంతాలకువెళ్లి 10 నుండి 12మందిదాకా చిల్లరవర్తకులను కలిసి ఒక్కొక్క ప్రాంతానికి ఒక డిపో వంతున రేపటినుండి ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారని కూడా ఆయన అన్నారు.

జంటనగరాలలో రోజుకు 3500 బస్తాలబియ్యంవాడకం

జంటనగరాలలో మొత్తంమీద రోజుకు సుమారు 3500 బస్తాలబియ్యం వాడకం జరుగుతుందని అంచనా. అందులో రెండువేల బస్తాలు ప్రభుత్వం నెలకొల్పిన నేటి నుండి ప్రారంభమైన 400 సౌక దుకాణాల ద్వారా సరఫరా కావలసిఉన్నది. సౌకధర దుకాణాలలో స్వల్పాదాయ వర్గాలకు మాత్రమే ఆహార పదార్థాలు లభిస్తాయి. మధ్యతరగతి, పైతరగతులవారు మామూలు చిల్లర దుకాణాలనుండి కొనుగోలు చేయవలసి ఉన్నది.

నెలసరివేతనాలు పొందే కుటుంబాల వారుబియ్యంతోసహా జీవితావసరపదార్థాలను రుణసౌకర్యం లభించే చిల్లర దుకాణాలలోకొనుక్కోవడంపరిపాటి. ప్రస్తుతం బియ్యం విక్రయించే 2000 లకు పైగా చిల్లర దుకాణాలలో ప్రజలకు కొంత సౌలభ్యం లేకపోలేదు.

ఇటీవల వరకు చిల్లరవర్తకులందరూ ఉస్మాన్‌గంజ్, మహారాజ్ గంజ్‌లలో తమకు నచ్చిన టోకువర్తకులవద్ద నుండి బియ్యం కొనుగోలు చేస్తుండే వారు. టోకు వర్తకుల నుండి వారికి కూడా రుణ సౌకర్యాలు లభిస్తుండేవి.

బియ్యం టోకు చిల్లరధరలను ప్రభుత్వం నిర్ణయించిన ఫలితంగా స్వతంత్రంగా తాము సాగిస్తున్న వర్తకాన్ని నిలిపివేసి తామందరు కలసి తమ సంఘంద్వారా వ్యాపారం నిర్వహించాలని ఉస్మాన్ గంజ్, మహారాజ్ గంజ్, మోండామార్కెట్లలోని 100 మంది టోకు వర్తకులు నిర్ణయించారు. టోకు వర్తకుల సంఘాన్ని గుర్తిస్తూ కంట్రోలు ధరలపై వారు బియ్యం అమ్మాలని ప్రభుత్వం ఆదేశించింది. ధాన్యం ఉత్పత్తి కేంద్రాలనుండి నేరరవాణాలో వారికి తోడ్పడగలమని

(మిగతా 6వ పేజీలో)

"గౌరవనీయులైన ఆహారశాఖమంత్రివారి ఆజ్ఞానుసారం ఈ రోజు బియ్యం ఇవ్వబడవు" అని రాసిఉన్న బోర్డు ఉస్మాన్‌గంజ్ బియ్యం టోకువర్తకుల సంఘం కేంద్ర డిపోవాకిట్లో నేడు దర్శనమిచ్చింది. నెల 1వ తేదీ అంటే లక్షలాదిమంది ఉద్యోగులు, కార్మికులు వేతనాలు పొందేరోజున అమ్మడానికి తమ వద్ద బియ్యం లేనేలేవని జంటనగరాల చిల్లరవర్తకులు కొనుగోలుదారులను తిప్పివంపవలసివచ్చినది. టోకువర్తకుల డిపోవద్దనుండి రిక్తహస్తులై తిరిగి వెళ్ళనున్న చిల్లరవర్తకులను చిత్రంలో చూడవచ్చు. (ఫోటో: పి. వి. యస్. శర్మ)

నాగార్జునసాగర్ కై 2 కోట్ల రూపాయల కేంద్రరుణం మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 (యు. యస్. ఐ)

నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మాణాన్ని కొనసాగించడానికై వర్తమాన సంవత్సరానికి 2 కోట్ల రూపాయల రుణాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం మంజూరు చేసింది.

దీనితో ఇంతవరకు కేంద్రం నుండి నాగార్జునసాగర్ ప్రాజక్టుకై 73.65 కోట్ల రూపాయల మేరకు రుణం లభించింది.

స్వరణ్‌సింగ్ నేడే రంగూన్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

బర్మాలో నాలుగు రోజులపాటుపర్యటనజరిపే నిమిత్తం విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగు రేపు రంగూన్ వెళ్ళనున్నారు. పొరుగు దేశాల నాయకులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకోవడానికి ఉద్దేశించబడ్డ కార్యక్రమం ఈ పర్యటన. [illegible]

శ్రీ స్వరణ్‌సింగుతో పాటు ఐదుగురు పత్రికా ప్రతినిధులు తమ దేశం కూడ కూడికి వీలుగా విసాలు మంజూరు చేయడానికి బర్మా ప్రభుత్వం నిరాకరించింది. తత్ఫలితంగా ఈ ఐదుగురు విలేకరులలో కనీసం కొంత మందైనా తమ పర్యటనను రద్దు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పాడింది.

జయపూర్‌లో అరెస్టయిన కమ్యూనిస్టుల విడుదల

జయపూర్, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ.)

ఆహార ధాన్యాల అధిక ధరలపట్ల నిరసనగా, దేశవ్యాప్తంగా జరిగిన కమ్యూనిస్టు సత్యాగ్రహ సందర్భంలో జయపూర్‌లో అరెస్టు చేసిన సి. పి. ఐ. రాజస్థాన్ శాఖ ప్రభావ కార్యదర్శితో సహా 69 మందిని నేడు విడుదల చేశారు.

అల్వార్ వద్ద అరెస్టు చేసిన కమ్యూనిస్టులలో ఏడుగురిని మించి, మిగిలిన వారందర్ని కూడా విడుదల చేశారు.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకుయత్నాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ.)

సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభం కానున్న లోక్‌సభ సమావేశంలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షాలన్ని సంయుక్తంగా ప్రతిపాదించడానికై యత్నాలు జరుపుతున్నాయి.

"మధ్యేమార్గవాది" ప్రధాని శాస్త్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

ప్రధాని లాల్‌బహాదుర్ శాస్త్రి తాము "మధ్యేమార్గవాది" అని నేడుచెప్పారు.

జాతీయ సౌకామండలిలో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు:

"నేను ఎక్కువగా మధ్యేమార్గాన్ని బలపరుస్తుంటాను. దేశప్రజలకు అదే ఉత్తమమార్గమని నేను భావిస్తున్నందున నేనుఅలా చేస్తాను".

రేవులలో యంత్రాల ఏర్పాటుకు, మానవ బలాన్నిపొదుపుగానికి మధ్యేమార్గమే అవసరమంటూ ప్రధాని అభిప్రాయపడ్డారు.

పుదుచ్చేరి లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మద్రాస్‌రాక

మద్రాస్, సెప్టెంబర్ 1 (పి. టి. ఐ)

పుదుచ్చేరి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ వి. వెంకటసుబ్బారెడ్డియార్ తాను ఏర్పాటు చేయబోయే మంత్రిమండలినిగూర్చి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తో చర్చలు జరపడానికి నేడు మద్రాస్ వచ్చారు.

ఢిల్లీ - మద్రాస్ విమాన సర్వీసును నేడు రద్దుచేసినందువల్ల, శ్రీ కామరాజ్ రేపు యిక్కడకు వస్తారని తెలుస్తోంది.

నంబూద్రిపాద అరెస్టు

త్రివేంద్రం, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

కమ్యూనిస్టు పార్టీ అతివాద వర్గ నాయకుడు శ్రీ ఇ.యం.యస్. నంబూద్రిపాద్‌ను రక్షణ నిబంధనలక్రింద నేడు ఇక్కడ అరెస్టు చేశారు.

మద్రాస్‌నుండి రైలు దిగగానే త్రివేంద్రం రైల్వేస్టేషన్‌వద్ద ఆయనను అరెస్టుచేసారు.

కేరళ అసెంబ్లీలోని మరి ఐదుగురు కమ్యూనిస్టు సభ్యులు రక్షణ నిబంధనల క్రింద నిర్బంధితులుగా ఉన్నారు.

సైప్రస్‌కు త్వరలో రష్యన్ సైనిక నిపుణుల పయనం

నైరోబి, సెప్టెంబర్, (పి.టి.ఐ.)

రష్యానుండి సరఫరా అయిన ఆయుధాలను ఉపయోగించడంలో సైప్రస్ సేనలకు తర్ఫీదు నిచ్చే నిమిత్తం ఐక్య అరబ్ రిపబ్లిక్ సైనిక నిపుణులు త్వరలో అక్కడకు వెళ్ళనున్నట్టు అభిజ్ఞవర్గాలవారు నేడు ఇక్కడ తెలిపారు.

మార్పు మధ్యధరా ప్రాంతంలోని దేశాలకు సమష్టిరక్షణ బలాన్నిఏర్పాటుచేసే లక్ష్యంతో రష్యా ప్రతిపాదనను అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభలో సమర్థించవచ్చునని తెలుస్తున్నది. ఈ సభ ఈ నెల 5వ తేదీన అలెగ్జాండ్రియాలో జరగనున్నది.

మధ్యవర్తి నియామకానికి కృషి

జెనీవా; సైప్రస్‌లో సమస్యనుపరిష్కరించడానికిగాను మధ్యవర్తిని నియమించడానికాను జరుపుతున్న కృషి రెండు వారాలలో ఫలించగలదని ఉధాంట్ ఆశాభావం ప్రకటించారు.

సైప్రస్ ఐక్య రాజ్య సమితి బలాలు ఈ నెల 26వ తేదీ తర్వాత కూడా [illegible]డడం అవసరమని పత్రికా విలేకరులతో పత్రికలు అయన అన్నారు. [illegible] వెంటనే పరిష్కారం [illegible] అభిప్రాయపడుతున్నట్టు ఆయన [illegible]రు.

ప్రభుత్వ అధీనంలోని నూనె సంస్థల విలీనం

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పేరిట కొత్త కంపెనీ ఏర్పాటు

బొంబాయి, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ.)

ప్రభుత్వ రంగంలోని నూనె శుద్ధి కర్మాగారాల యాజమాన్యాన్ని నిర్వహిస్తున్న ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్, ప్రభుత్వయాజమాన్యంలోని ఇండియన్ ఆయిల్ కంపెనీ రెండూ నేడు విలీనమయాయి. విలీనమైన ఈ రెంటితో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ అనే నూతన సంస్థను ఏర్పాటు చేశారు.

నూతన కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీ పి. ఎ. గోపాలకృష్ణ నియామకమయారు. ఈ నూతన సంస్థ పెట్టుబడి 75 కోట్లు ఉన్నదనీ, మార్కెట్‌లో గిరాకీఉన్న వస్తువులనే ఉత్పత్తిచేసేటట్టు చూస్తామని శ్రీ గోపాలకృష్ణ అన్నారు.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్ సెప్టెంబర్ 1	
ప్రారంభ ధర	31.90
ముగింపు ధర	31.95

సౌలుగవ ప్రణాళికా కాలంలో నౌకారవాణా పాటవం అభివృద్ధి

35 లక్షల టన్నులు లక్ష్యంగా నిర్ణయించాలని ప్రధాని శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 (పి.టి.ఐ)

నౌకారవాణా పాటవం కనీసం 30-35లక్షల టన్నులు నాలుగవ ప్రణాళికా లక్ష్యంగా ఉండాలని ప్రధాని శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి నేడు సూచించారు.

ఈ లక్ష్యసాధనలో ప్రైవేటురంగంలోని నౌకా సంస్థలు ఎక్కువ కృషి చేయాలని అన్నారు.

ప్రధాని, జాతీయ షిప్పింగు బోర్డు సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమని చెప్పారు. సాధారణంగా, ఏదైనా ప్రత్యేక పరిస్థితి లేదా ఉపద్రవం సంభవించినప్పుడు ఉన్నత స్థానాలలో ఉన్న మన అధికారులు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తారనీ, కాని, మామూలు పరిస్థితులు నెలకొన్న తర్వాత వారు అతిసాధారణ ధోరణిలో వ్యవహరిస్తారని ప్రధాని అన్నారు.

దేశంలో అత్యవసర పరిస్థితి తొలగలేదనీ, ఈ సమయంలో అధికారులు సర్వదా అప్రమత్తులై ఉండాలని శ్రీ శాస్త్రి చెప్పారు. ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి రానున్న కొన్ని మాసాలు దేశానికి గడ్డురోజులుగా ఉండగలవనీ, అందువల్ల ఈ విషయాన్ని మరీ మరీ నొక్కి చెప్పవలసి వస్తున్నదని ప్రధాని అన్నారు.

వివిధ శాఖలకు చెందిన అధికారులు తరచు సమావేశమై, తమను ఎదుర్కొంటున్న ఎదుర్కోగలసమస్యలను చిక్కులను గురించి చర్చలు జరపాలనీ ఆయన సూచించారు.

రేవులలో సరుకులను [illegible]లలోకి ఎక్కించడం, దిగుమతి చేయడం మరింత సమన్వయంతో [illegible] సత్వరంగాను జరిగే విధంగా [illegible]లని ప్రధాని చెప్పారు.

నౌకా రవాణా పాటవంగతఅయిదారేళ్ళలో గణనీయమైన అభివృద్ధి సాధించిందనీ, నౌకా రవాణాకు అత్యంత ప్రాధాన్యం కలదని తాను భావిస్తున్నట్టు శ్రీ శాస్త్రి చెప్పారు.

ప్రభుత్వరంగంలో నౌకా రవాణా కార్పొరేషన్ స్థాపన ఈ దశలో ఒక ప్రధానమైన పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ సమ్మేళనంతంగా పనిచేసి, ఇతర సంస్థలకు ఆదర్శప్రాయంగా ఉండని ప్రధాని అన్నారు.

ప్రైవేటు రంగంలోని నౌకా రవాణా సంస్థలు సైతం ఈ కాలంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన విషయం విస్మరించరాదని ఆయన అన్నారు.

వారు ఇదివరకు సాధించిన అభివృద్ధి హర్షదాయకం. అయితే ముందుముందు మరింత అభివృద్ధి సాధించాలని కోరుతున్నారు. ఈ సందర్భంలో ప్రైవేటు, ప్రభుత్వరంగాల మధ్య సంపూర్ణ సహకారం, సమన్వయం అత్యవసరమని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి చెప్పారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో ఎగుమతుల స్థాయి 5,100 కోట్ల రూపాయలకు ఉండాలని లక్ష్యం నిర్ణయించడానికి సంకల్పిస్తున్నారని ప్రధాని తెలియ చేశారు.

ప్రస్తుతం విదేశ వాణిజ్యంలో కోర్టి భాగం మాత్రమే భారత నౌకలద్వారా రవాణా అవుతున్నది. సమీప భవిష్యత్తులో ఇది కనీసం 50 శాతానికి అభివృద్ధి చెందే విధంగా లక్ష్యం నిర్ణయించడం ఎంతైనా అవసరం కాగలదని ఆయన పేర్కొన్నారు.

ఆహార ధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తుల మొదలైన సరుకులను పెద్ద మొత్తంలో రవాణా చేయడానికి తగిన విధంగా నౌకా రవాణా పాటవం అభివృద్ధి చెందాలనీ, తీర కొరకు టాంకర్ నౌకలు అధికతగా ఉండాలని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి సూచించారు.

శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి వ్యంగ్య ధోరణిలోమాట్లాడుతూ, నౌకారవాణా రంగానికి చెందిన కొందరు వ్యక్తులను ప్రశంసించారు.

కేంద్రరవాణాశాఖమంత్రి శ్రీ రాజ్ బహదుర్ ప్రస్తావన తెచ్చి "నౌకా రవాణా వ్యవహారాలంటే శ్రీ రాజ్‌బహదుర్‌కు విశేషమైన ఆసక్తి. నేను కొత్త మంత్రివర్గం ఏర్పాటు చేసినప్పుడు, రవాణాశాఖకు బదులు మరొక శాఖను స్వీకరించగలరాఅని శ్రీరాజ్ బహదుర్‌ను అడిగాను. కాని, ఆయన సమ్మతి ఒప్పుకోలేదు" అని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి చెప్పారు.

పంజాబ్‌లో వరదలవల్ల 2 వేల గ్రామాలు జలమయం

విమానంలోనుండి పరిస్థితిని పరిశీలించి ప్రధాని శాస్త్రి ఢిల్లీ తిరిగిరాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (పి. టి. ఐ)

ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి వైమానిక దళానికి చెందిన వైకౌంట్ విమానంలో బయలుదేరి పంజాబ్‌లో వరదల తీవ్రత్వం దృశ్యాలను నేడు కొంతవరకు తిలకించారు. వాతావరణం అనుకూలంగా లేనందున, కార్యక్రమం పూర్తికాకుండానే విమానం ఢిల్లీకితిరుగు ప్రయాణమవవలసివచ్చింది.

నజఫ్‌గఢ్, ఛాపాబిండ్, ఝూజార్ ప్రాంతాలలో వేలాది ఎకరాల పంట పొలాలు, అసంఖ్యాకమైన నివాసాలు వరదనీటిలో మునిగిఉన్న దృశ్యాలను ప్రధాని విమానంలోనుండి తిలకించారు.

విమానం సోనేపట్ వైపు వెడుతున్న సమయంలో మేఘాలు అతి సందుగాపయనిస్తున్నయన విమానాన్ని వెనుకకు మళ్ళించవలసిన పరిస్థితి ఏర్పడింది. వరదల మూలంగా సోనేపట్ ప్రాంతం ఎక్కువ దెబ్బతిన్నది.

వరదల ఫలితంగా రాష్ట్రం మొత్తం మీద 2,211 గ్రామాలు, 251,892 ఎకరాల పంట దెబ్బతిన్నాయి.

ఢిల్లీకితిరిగివచ్చిన అనంతరం ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, విస్తారంగా అస్తిపాస్తులకు నష్టం సంభవించిందనీ, వరద బాధితుల సహాయానికి తక్షణ చర్యలు అవసరమనీ అన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో వరద ప్రాంతాలను పూర్తిగా చూడకుండా వెనుతిరిగి రావలసివచ్చినందుకు విచారిస్తున్నామని చెబుతూ నజఫ్‌గఢ్ ముంగుగులాలువల పై పనిని సత్వరంగా పూర్తిచేయాలని అన్నారు. వరదల మూలంగా రబీపంటనాట్లు దెబ్బతిన్నవేమోనని ఆందోళన చెందుతున్నామని ప్రధాని అన్నారు.

కేంద్రప్రభుత్వం, పంజాబ్, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సమన్వయంతో వరద నిరోధక పథకాలను అమలు

(మిగతా 2వ పేజీలో)

పంచాంగం

బుధవారం

2-9-64

స్వస్తిశ్రీ చంద్రమాన క్రోధినామ సంవత్సర శ్రావణ శుక్ల పంచదశి సాయంత్రం గం. 6-50 నిలకు తదుపరి ద్వాదశి శుక్రవారం రాత్రి (నేకువ జామున) గం. 2-34 నిల వరకు తత్పశ్చాత్ పుష్యమి నక్షత్రము మధ్యాహ్నం గం॥ 2-34 .ల నుండి గం. 4-04 ని.ల వరకు.

కళా, సంగీత, నాటక రంగములకు సంబంధించిన సమస్యలకు ప్రజా సమూహమునకు సంబంధించిన విషయములకు ఉదయం అనుకూలము నూతన వ్యాపారములందు పెట్టుబడులకూ స్థిరాస్తి వ్యవహారములకు అంతమంచిది కాదు.

సాయంత్రమునందు వివాహ ప్రసక్తికి, కొత్తకొత్త స్నేహములకు. అనుకూలము నూతనోద్యోగ ప్రయత్నములకూ, ప్రభుత్వాధికారులతో సంప్రదింపులకూ అనుకూలము శ్రీదారంగములో కొలది మెలకువతో వ్యవహరించుట అవసరము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు, మానెలు, సూనెగింజలు అధికమైన ధరలు కలిగియుండును. ప్రతి జీవనోపాధి, స్టాకులు, షేరులు యథాతథముగా ఉండును.

ఆంధ్రభూమి

బుధవారం, 2 సెప్టెంబర్ 1964

సహేతుక విమర్శ

మొన్నటి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో బిహార్ సభ్యుడొకాయన యథాలాపంగా ఒక విమర్శ చేసి, కాంగ్రెస్ పార్టీలో ఉన్న అతి ముఖ్యమైన లోపాన్నొకటి ప్రస్ఫుటం చేశాడు. ఐతే అది సభ్యుల దృష్టిని ఏమీ ఆకర్షించలేకపోయింది. ఆ అంశం ప్రాముఖ్యాన్ని ఎవరూ పట్టించుకోలేదు. అగ్ర నాయకులు సైతం మౌనం వహించారు. ఇంతకూ ఆ అంశం [illegible] శ్రీ దేశపాండే ఇలా అన్నారు "కాంగ్రెస్ వాదుల విజ్ఞానాభివృద్ధి శిక్షణకు ఏర్పాటేమీ లేవు సాధారణంగా కాంగ్రెస్ వాదులు ఏమీ చదవరన్న విషయం విదితం"

మాజీ డెప్యూటీ మంత్రి శ్రీ అబిద్ అలీ ఆ విషయాన్నే మరికొంచెం విశదీకరించి ఉదాహరణలిచ్చారు ఈ సభ్యులు ఉద్దేశించినది వార్తాపత్రికల పఠనం వగైరాలు కావు. ఒక రాజకీయ పార్టీ గా కాంగ్రెస్‌కున్న ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక లక్ష్యాలేమిటి? వాటి వెనుకనున్న సిద్ధాంతాలేమిటి? "ప్రజాస్వామ్యం", "సోషలిజమ్" మొదలైన పదాలకు వారిచ్చే నిర్వచనాలేమిటి? తక్కిన పార్టీలకూ తమకూ లక్ష్యాలలో ఉన్న భేదాలేమిటి?

కాంగ్రెస్ వాదులలో అత్యధిక సంఖ్యాకులకు యీ అంశాలపై స్పష్టమైన, నిర్దిష్టమైన అభిప్రాయాలు లేవు, అధ్యయనం అంతకన్నా లేదు. సాధారణ సభ్యులందరికీ అంత పరిజ్ఞానం ఉండవలసిన అవసరం లేదు కాని బాధ్యతాయుతమైన పదవులలో ఉన్న వారికి యితర కార్యకర్తలకు నిరంతర అధ్యయనం ఉండాలి కదా! కాంగ్రెస్ సంస్థలో సరిగ్గా అదే మృగ్యం అధ్యయనం నేసి అవగాహన తెచ్చుకోగల్గే కనీస విద్యాభ్యాసం చాలా మందికి లేదు. ఉన్నవారు అసలు పట్టించుకోరు ఆ భారమంతా అగ్రనాయకులకు వదిలేసి తాము నిశ్చింతగా ఉంటారు ముఠాలు కట్టడంలోనూ, పక్షాలుగా కొట్టాడుటలో పదవులను [illegible] శేజిక్కించుకోవడంలోనూ నిమగ్నులై నిరంతరం తాపత్రయ పడుతూంటారు.

ఈ విషయంలో ప్రపంచంలోని అన్ని రాజకీయ పార్టీలలోనూ నేటి కాంగ్రెస్ పార్టీ విలక్షణమైనదని చెప్పవచ్చు. మేధావి వర్గాలకు దూరమైపోయి, బుద్ధిపూర్వకంగా వారిని దూరంగా ఉంచే పార్టీ మరొకటి ఎక్కడా లేదేమో! అమాటకొస్తే మన దేశంలోనే లేదు. మేధావి వర్గాలను ఆకర్షించి తమలో చేర్చుకోవడానికి కమ్యూనిస్టు పార్టీ అహరహమూ ప్రయత్నిస్తూంటుంది. సాధారణ కార్యకర్తలకు కూడా శిక్షణ తరగతులు పెట్టే సిద్ధాంత పరంగా ప్రాథమిక సూత్రాలను బోధిస్తుంది. నిన్న మొన్న ఏర్పాటైన స్వతంత్ర పార్టీ కూడా సిద్ధాంత ప్రచారం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది.

ప్రతిపక్షాలకు తప్ప, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అటువంటి అవసరం లేదని పెద్దల ధీమా కావచ్చు. కాని అది భ్రాంతి. 1947 వరకూ కాంగ్రెస్ నాయకులు సిద్ధాంతబలాన్ని ఆధారం చేసుకునే పాటు కృషి సాగించారు. స్వాతంత్ర్యానికి పూర్వం గాంధీజీ, తరువాత ప్రధానిగా నెహ్రూ సిద్ధాంత బలంతోనే కాంగ్రెస్‌ను మహోన్నతమైన సంస్థగా రూపొందించారు. మెట్లు మెట్లుగా నెహ్రూ తన సిద్ధాంతాలను ప్రజలలో ప్రచారంచేసి వ్యవస్థాపరంగా మార్పులు తెచ్చి ప్రజాస్వామ్య సోషలిజమ్ అనే లక్ష్యం వైపు దేశాన్ని నడిపించారు.

[illegible] మనం యిప్పుడున్న పరిణామదశలో అయోమయం ప్రవేశించడానికి మూల కారణం కాంగ్రెస్ పార్టీలోని సైద్ధాంతిక అయోమయమే, అందులో కరడుకట్టిన క్యాపిటలిస్టు మొదలు తీవ్రమైన వామపక్షీయునివరకూ అందరూ ఉన్నారు అంచేత కాంగ్రెస్ విధానాలనేవి ఏమిటీ అని ప్రశ్నవస్తే పార్టీ సభ్యులే ఎవరికి తోచిన సమాధానం వారు చెపుతారు కాంగ్రెస్ ప్రచారమంటే గంటలకొద్దీ ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడమని పార్టీ నేతలు భావిస్తున్నారు ఒక శిక్షణలేదు, క్రమబద్ధమైన ఆలోచన లేదు అలాంటి ఉపన్యాసాలు విని ప్రజలు విసుగెత్తిపోయారు సంఘంలోని ప్రతి పెత్తందారూ కాంగ్రెస్‌లో నాయకుడిగా చెలామణి అవుతూంటే, విధానాల, సిద్ధాంతాల ప్రసక్తి ఎవరికి కావాలి?

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉంది దానికొక రీసెర్చి విభాగం ఉందా? లేదు నిపుణులైన ప్రచార సాహిత్య వేత్తలతోడ్పాటుతో ఎప్పటికప్పుడు ఆయా సమస్యలపై కరపత్రాలు, చిన్న చిన్న గ్రంథాలు ప్రచురిస్తుందా? లేదు అలాంటి ఆలోచనలే ఎవరికీ రావు రాష్ట్ర కాంగ్రెస్ ఒకప్పుడు పత్రిక నడిపించింది అందులో పెత్తందారుల ఫొటోలూ, స్వంత డబ్బా తప్ప పనికివచ్చే విషయాలే ఉండేవికావు కొంత కాలానికి పత్రికను ఎత్తివేశారు.

అధికారంలో ఉన్నా లేకపోయినా, బ్రిటన్‌లోని లేబర్, కన్సర్వేటివ్ పార్టీలు నిరంతరం తమతమ సిద్ధాంత ప్రచారాలు చేస్తూంటాయి తర్కాన్ని తర్కంతో ఎదుర్కుంటాయి ప్రతి సమస్య మీదా కూలంకషమైన కరపత్రాలు వెలువరిస్తాయి లేబర్ పార్టీ కార్యాలయం 'ట్రాన్స్‌పోర్ట్ హౌస్' వారి కరపత్రాలు, పుస్తకాలు, పరిశోధకులకు కూడా వినియోగపడే రీతిలో తుణ్ణంగా ఉంటాయి కార్యకర్తలకు సిద్ధాంత శిక్షణ యివ్వవలసిన అవసరం లేదని, మన కాంగ్రెస్ పెత్తందారుల అభిప్రాయం అంచేత అధ్యయన ప్రసక్తిలేదు ఈ దుస్థితి చూసి బీహారు సభ్యుడికి బాధ కలిగినది ఐతే అతడి హితోక్తిని వినిపించుకునేదెవరు?

రాజకీయ పర్యావలోకనం

నాగార్జున సాగర్‌కు, ఇతర పా॥ ప్రాజెక్టులకు కేంద్ర సహాయము

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గత వారం హైదరాబాదు వచ్చినప్పుడు రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి ఉద్యోగులు ఆయనతో జరిపిన సంప్రదింపుల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం కొంత అదనపు ధనసహాయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఈయవచ్చునన్నదే ఆశ పర్వడింది. ఈ సహాయం ఎంత అనే విషయాన్ని గురించి నిశ్చర్యగా తేలక పోయినప్పటికీ 4-5 కోట్ల రూపాయలు ఉండవచ్చునని అనుకోవచ్చు. ఈ అదనపు సహాయం వల్ల ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం కొంత త్వరితగతిని సాగిపోవడానికి అవకాశం పర్వడుతుంది.

ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంక్రింద సాగుతూన్న యీభారీ నిర్మాణం ధనాభావంవల్ల అనుకొన్నంత తొందరగా సాగటంలేదని, దానివల్ల రాష్ట్రప్రభుత్వం, చానిపైన పెడుతూన్న పెట్టుబడికి తగిన ఫలితం రావడానికి ఆలస్యమవుతున్నదని కేంద్ర మంత్రులు గ్రహించడం ముదావహం ఇటువంటి పెద్ద ప్రాజెక్టుల నిర్వహణ అలస్యమైనకొద్దీ వాటిపైన పెట్టుబడి ఖర్చు ఎక్కువకావడం, పెట్టుబడికి తెచ్చుకొన్న రుణాలపైన వడ్డీ కూడ క్రమేపీ పెరగడం, దానివల్ల రాష్ట్రానికి, దేశానికి, ప్రజలకు తగిన ప్రతిఫలం రాకపోవడం జరుగుతూంది. ఎంతత్వరలో వాటినిర్మాణం పూర్తయి, ఆ ప్రాజెక్టు క్రిందకు వచ్చేభూములకు నీరు సరఫరా ఏర్పాట్లు చేయబడితే అంతమేరకు డబ్బు ఆదా చేయడానికి ఫలితాలు పొందడానికి వీలవడం జరుగుతుంది.

ప్రభుత్వ కోరిక

రాష్ట్రప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద కాల్వలు 1966 నాటికి పూర్తిచేసి భూములకు నీరు సరఫరా చేయటకు వీలుగాఅవసరమయినకార్యక్రమం పూర్తిచేయడానికి మూడవ ప్రణాళికా కాలంలో 18 కోట్ల రూపాయలు అదనంగా కేంద్రం ధనసహాయం చేయవలెనని ఇప్పటికి కొంతకాలం నుంచి కోరుతూ ఉండడంమనకు తెలుసు. ఇప్పటివరకు ఆకోరిక విషయమై కేంద్రం ఇదమిత్థమయిన నిర్ణయానికిరాలేదు. ఇప్పుడయినా 4-5 కోట్ల రూపాయల సహాయం వెంటనే అందేటట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ఏర్పాటుచేయగలిగితే రాష్ట్ర ఆర్థికస్థితిపైన అదనపు కొంత వరకు తీరుతుంది మరికొంతసహాయం వచ్చేసంవత్సరపు కేంద్ర బడ్జెట్‌లో ఏర్పాటుచేయవచ్చు

ఇదివరకు రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్‌కు కేంద్రం అధిక ధనసహాయమైనా చేయాలి లేక ఆ ప్రాజెక్టును తన ఆధ్వర్యంక్రింద నిర్వహించడానికైనా అంగీకరించాలని పదేపదేకోరడం జరిగింది ఇప్పుడు స్పష్టంగా తేలిన విషయమేమంటే ఇంతవరకు పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏర్పాటై నిర్మాణంకొనసాగుతున్న ఏ భారీ నీటి పారుదల లేక ఇతర ప్రాజెక్టుకు కాని కేంద్రం నిర్వహణ బాధ్యత తీసుకోదు ఇక ముందు-అనగా నాలుగవ ప్రణాళికలో స్థాపించబోయే పెద్ద ప్రాజెక్టులను కేంద్రం తన ఆధ్వర్యంక్రిందే నిర్వహించడానికి ప్రయత్నిస్తుంది

ఈ సిద్ధాంతంపూర్తిగా అంగీకరింపబడినట్లయితే ఆంధ్రరాష్ట్రంలో ఇప్పుడు నిర్మాణానికి సిద్ధమవుతూన్న పెద్ద ప్రాజెక్టులు శ్రీశైలం పోచంపాడు మొదలయినవాటిని కేంద్రం నిర్వహించే అవకాశం ఉండదు కాని వాటికి ఇప్పటికన్న ఎక్కువగా, భారీగా కేంద్రసహాయం లభించడానికి మార్గం అవకాశం ఉండవచ్చు

రాష్ట్రాలకు ఆర్థిక సహాయం

శ్రీ కృష్ణమాచారి చెప్పిన వేరొక విషయం ఆంధ్రరాష్ట్రానికి ఇతర రాష్ట్రాలకు కూడ సంతోషం కలిగించేదిగా ఉండి నాలుగు ప్రణాళికా కాలంలో రాష్ట్ర ప్రణాళికా పథకాలకు కేంద్రం వద్దనుండి ఇదివరకంటె ఎక్కువ ధన సహాయం లభించేటట్లు ఏర్పాట్లు జరుగుతాయి. రాష్ట్ర ప్రణాళికల ద్వారా దేశాభివృద్ధి జాతీయ ఆదాయం పెరగడానికి ప్రత్యేక అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయాభివృద్ధి, మధ్యతరగతి, చిన్న తరహా గ్రామీణ పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విద్యాభివృద్ధి- ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికలలోనే చేరుతాయి. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి ద్వారానే జాతీయాదాయం, సగటు వ్యక్తి ఆదాయం పెరగడానికి మార్గం సులభమవుతుంది.

ఈ ముఖ్యమయిన పథకాలు త్వరలో ఫలితాలనిస్తే పరకాలకు ప్రత్యేక ప్రాముఖ్యతనియడం నాలుగవ ప్రణాళికలో ఒక ప్రధానమయిన సూత్రంగా అంగీకరింపబడే సూచనలున్నాయి. మొత్తంమీద త్వరితంగా ఫలితాలనిచ్చే ప్రజల నిత్యావసరాలను తీర్చే పథకాలు ఇట్టి కార్యక్రమాలకు మొదటి మూడు ప్రణాళికలలోకన్న ఎక్కువ ప్రాధాన్యత నాలుగవ ప్రణాళికలో తప్పకుండా లభిస్తుందని ఆశించవచ్చు. మొత్తంమీద ప్రణాళికా సంఘ దృక్పథంలో కేంద్ర ప్రభుత్వ దృక్పథంలోను యీ మార్పు

సి. వి. హెచ్. రావు

రావడం దేశాభ్యుదయం దృష్ట్యా సంతోషించవలసిన విషయం.

విద్యాబోధన కాలపరిమితి పెరుగుదల

రాష్ట్రంలో మాధ్యమిక సెకండరీ స్కూళ్లు ఒక సంవత్సరం పనిచేసే రోజులు 200 నుండి 220 కి పెంచుతూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులవల్ల విద్యాబోధనలో పటిష్టత ఎక్కువవడానికిగాని, విద్యార్థులకు ఎక్కువ విషయాలు తెలుసుకోటానికి అదనపు అవకాశాలు ఏర్పడడంకాని, మొత్తంమీద విద్యావిధానంలో చెప్పుకోతగ్గ అభివృద్ధి సంపాదించడానికిగాని సదవకాశం ఏర్పడుతుందని ఆశించుటకు వీలులేదు. ఈ ఉత్తరువులను గురించి రాష్ట్రంలోని ఉపాధ్యాయులు తమ ఆందోళన తెలియపరచి వాటిని ఉపసంహరించుకోవలెనని విజ్ఞప్తిచేయడం సమంజసంగా కనిపిస్తుంది.

ఇతర దేశాలలో సెకండరీ స్కూళ్లు సంవత్సరానికి 240 రోజులు, రోజుకు ఐదున్నర గంటలు అవి పనిచేస్తున్నాయంటే ఆ దేశాలలో ఆర్థిక, సాంఘిక, ఇతర పరిస్థితులు వేరు. స్కూళ్లు నడుపబడే విధానం వేరు. మన దేశంలో సూటికి 70-80 మంది కుటుంబాలలో పిల్లలుస్కూళ్ళకు పోవడానికి, ఇండ్లలో కులాసాగా ఉండి పాఠాలు చదువుకోవడానికి అనుకూల పరిస్థితులు ఉన్నవారుకారు. అదే విధంగా చాలా స్కూళ్ళలో వారికి ఆటలకు, భోజనంచేయుటకు అనుకూల పరిస్థితులులేవు. చాలాస్కూళ్ళకు క్లాసులు నడుపుటకు ఇళ్లు వసతులు కూడా లేవు.

ఉపాధ్యాయుల ఇబ్బందులు

ఇక ఉపాధ్యాయుల విషయంలో చాలాస్కూళ్ళలో ఉండవలసినంతమంది ఉపాధ్యాయులు లేకపోవడం, ఉన్నవారికి కూడ జీతాలు సకాలంలో అందకపోవడం ఒకప్రక్క స్కూలులో విద్యాబోధనకు కావలసిన పరికరములు లేకపోవడం, ఒక పీరియడ్‌కు, ఇంకొక పీరియడ్‌కూ మధ్య విశ్రాంతిలేకుండా, ఒకక్లాసునుండి ఇంకొకక్లాసు హుటాహుటి పరుగెత్తవలసిరావడం, 50,60 విద్యార్థులు కల క్లాసులలో విద్యాబోధనచేయడంవల్ల ఏర్పడే శరీర ఆయాసాలు గురికావడం వేరొక ప్రక్కమనం చూస్తున్నాం. ఈ పరిస్థితులలో వారు విషయాలు ఎంత వరకు విద్యార్థులు పూర్తిగా గ్రహిస్తున్నారు. ఎంతవరకు పాఠశాలలో బోధనవల్ల లాభం పొందుతూ ఉన్నారో అనే అనుమానం కూడ కలుగుతుంది.

ఈ పరిస్థితులలో స్కూళ్ళు పనిచేసే కాలపరిమితిని పెంచడంవల్ల ఉపాధ్యాయులు తమ బాధ్యతలనుఎక్కువగ శ్రద్ధ నిర్వహించగలరా, నిర్వహిస్తారా? దానివలన విద్యార్థులకు ఇదివరకుకంటె ఎక్కువ లాభం కలుగుతుందా అనే ప్రశ్నలు బయలుదేరుతాయి.

సంప్రదింపుల అవసరం

ఏమయినా ప్రభుత్వం రాష్ట్ర విద్యావిధానంలో యీ మార్పు ప్రవేశపెట్టడానికి ముందు దాని మంచి చెడ్డలు సాధకబాధకాలు, అవసరం అనవసరాలు పూర్తిగా విచారించి ఉపాధ్యాయుల సంఘాలను పేరెంట్సు అసోసియేషన్‌లు సంప్రదించి ఉండవలసినది. ఏ సంప్రదింపులు లేకుండా ఇట్టి ప్రధానమయిన మార్పు ప్రవేశపెట్టటంవల్ల ఉపాధ్యాయులలో ఆందోళనరేకెత్తించి తమ కార్యనిర్వహణపట్ల శ్రద్ధ తగ్గేటట్టు చేయడం, విద్యార్థులకు తద్వారానష్టం ఏర్పడడం మాత్రం మిగలవచ్చు. దీని వల్ల రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పరిష్టమయిన విద్యాబోధనకు అవరోధంకలగవచ్చు. పరీక్షలలో మంచి ఫలితాలు రావడం కొరకు స్కూళ్ళు పనిచేసే రోజులు ఎక్కువచేసి నెలరోజులుతగ్గించి పనిచేసే కాలం ఎక్కువ చేయబడిందనే కారణం అసలు ఆశయం నెరవేరడానికి బదులు పరిస్థితి ఇప్పటికంటే అధ్వాన్నంకావడానికి తోడ్పడవచ్చు.

విద్యారంగంలో తరచుగా జరుగుతున్న మార్పులు, సంస్కరణలు ఎంత మాత్రం విద్యాభివృద్ధికి దోహదం చేయవు. ఉపాధ్యాయుల సహకారం లేనిదే ఏమార్పుకూడా సరిగా అనుకూల ఫలితాలు నియదు, ఇప్పుడు ప్రవేశపెట్టబడిన మార్పుకు ఉపాధ్యాయుల సంఘాలు సుముఖంగా లేనట్టు స్పష్టమవుతోంది. కాని దాని ఆచరణ ప్రస్తుతం ఆపుచేసి విద్యాబోధన పరిష్కరించేందుకు ఇతర మార్గాలను అన్వేషించడం మంచిది. ఈ అన్వేషణలో ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పూర్తిగా సహకరిస్తారని ఆశించవచ్చు; సహకరించాలి.

కాగా ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితులు బాగుపరచడం, వారి జీతపు స్కేళ్లు, డియర్‌నెస్ అలవెన్సులను పెంచించడం సమస్యలు ఉండనే ఉన్నాయి. సెప్టెంబరు ఐదవతారీఖున దేశం అంతటా "ఉపాధ్యాయులరోజు" ఆచరించబడుతుంది. ఆ రోజున ఉపాధ్యాయుల ప్రధానసమస్యలను గురించి ప్రతిపాదన ప్రబోధం జరగుతుంది. ఉపాధ్యాయుల తమ ఆర్థిక, సాంఘిక పరిస్థితుల బాగుకొరకు ఆందోళనతో వారి బాధ్యతల నిర్వహణ సమస్యలను గురించికూడ ఆరోజు చర్చించుకొని స్థిరనిశ్చయానికి రావలసి ఉంటుంది.

ఆహార పరిస్థితి

ఒక ప్రక్కనుండి రాష్ట్రంలో ఆహార పరిస్థితిని బాగుచేయడానికి తీసుకొనిన చర్యల వల్ల ఫలితం వస్తూందని ఆశిస్తూ ఉంటే వేరొకప్రక్క ప్రభుత్వజాప్యం వల్లనే ఆ పరిస్థితి క్షీణించడానికి అవకాశం ఏర్పడుతోంది

ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల ప్రకారం మిల్లర్లు ఉత్పత్తిదార్లు తమ వద్ద మన్ను ఆహార నిల్వలను సెప్టెంబరు మొదటి తేదీకి పూర్తిగా బయలు పెట్టవలసి ఉండెడి పశ్చిమ గోదావరి జిల్లాలలోని మిల్లర్లు చాలా మంది ప్రకటించిన బియ్యపు నిలవలు రెండులక్షల టన్నుల వరకు ఉన్నవి ఇక ఉత్పత్తిదారులకు ఇచ్చిన కాలపరిమితిని మరల సెప్టెంబరు 7వ తేదీ వరకు పెంచినట్లు ప్రకటింపబడింది ఉత్పత్తిదారుల విషయంలో యీ విధంగా కాలం పొడిగించడంవల్ల వారిదగ్గర ఉన్న నిలవలు చాలావరకు యీ మధ్యలో హరించిపోవడానికి అవకాశం కల్పించడం మాత్రంఅవుతుంది ఇది ప్రభుత్వ విధానంలో సూత్రానికి ఆచరణ మధ్య ఉన్న అగాధానికి తార్కాణంగా ప్రజలు ఊహించడానికి అవకాశం కనిపిస్తుంది

కాలపరిమితిపెరుగుదల

సెప్టెంబరు 3 4 తేదీలలో దక్షిణ ఆహారమండలిలోని రాష్ట్రాల ఆహార శాఖ ఉద్యోగులు సమావేశమయి, ధాన్యపుధరలు నిర్ణయించడం జరుగుతుంది ఆధరలు ప్రకటించలేదనుకు తమ ధాన్యపు నిలవలను బయట పరచడానికి అవసరంలేకుండా చేయడానికి ఉత్పత్తిదారులకు అవకాశం ఇచ్చుటకై సెప్టెంబరు 7వ తేదీవరకు కాలపరిమితి పొడిగించడం జరిగి ఉండవచ్చు

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఆహారపరిస్థితి ధరలు సుస్థిర స్థితికి రాకముందే ఇక్కడనుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం నిషేధం లేకుండా సరఫరా చేయవచ్చునని ఆహారమంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటించడం అంతసమంజసం కాదని చెప్పాలి ఇతరరాష్ట్రాలకువారిఆహార పరిస్థితిలోఇబ్బందులు ఎదుర్కోడానికి సహాయ పడవలసిన అవసరం మిగులు రాష్ట్రం అయినమనకు ఉన్నప్పటికి, రాష్ట్రంలోనే ఆహార పరిస్థితి విషయంలో ఇంకా అందోళనకు కారణం లేకుండా పోలేదు. కేంద్ర ఆహార మంత్రికూడ ఆహార మండలులను తొలగించడానికి ఆహారధాన్యాలు ఒక మండలంనుంచి ఇంకొక మండలంలోని ప్రాంతాలకు తరలించడంగురించి విధానాన్ని మార్చడానికి అనుమానిస్తూండగా మన రాష్ట్రంనుండి ఎక్కడికయినా బియ్యం ఎగుమతి చేయుటకు వర్తకులకు అవకాశం కల్పించడంతిరిగి దుస్థిర పరిస్థితులను కొరితెచ్చుకోవడం అనిపిస్తుంది దక్షిణ మండలంలోని ప్రాంతాలకు ధాన్యం,బియ్యంసరఫరా చేయడంలేదు ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడం వేరు (శాఫీరైట్, ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్సు).

తామ్ర శిలా శాసనాల సంరక్షణకు పురాతత్వ శాఖ పథకం

ఆంధ్రుల సమగ్ర చరిత్ర రచనకు కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 1

తామ్ర శిలా శాసనములను సేకరించి పదిలపరచటానికి చారిత్రక ప్రాధాన్యంగల లిఖిత ప్రతులను సంరక్షించటానికి పురాతత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించింది ఆంధ్రుల చరిత్రను తిరిగి వ్రాయటానికి ఈ ఆధారములు తోడ్పడుతాయి

ఈ లక్ష్యసాధనకై రెండు సంవత్సరాలక్రితం రు 8 5 లక్షలు మంజూరు చేస్తూ ఒక పథకాన్ని రూపొందించాలని ఆదేశించింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించిన పథకం భారతదేశ మంతటిలోను మొదటిదని పురాతత్వశాఖ ప్రతినిధివల్ల తెలుస్తూంది

సాంస్కృతిక శాఖమంత్రి శ్రీ ఎం ఆర్ అప్పారావు, ఆంధ్రుల సమగ్ర చరిత్రను వ్రాయించటానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు మరొక ఉప సంఘం వివిధ ఆధారముల సేకరణకు చారిత్ర గ్రంథప్రచురణ వ్యయపు అంచనాలు తయారు చేయటానికి నియమించబడింది

కనీసం నాలుగు సంవత్సరాల కాలంలో పూర్తియౌతుందని ఆశిస్తున్న ఈ పథకాన్ని అమలుపరచటానికి ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను నియమిస్తారు ముగ్గురు అసిస్టెంటు డైరెక్టర్లు పర్యవేక్షణక్రింద ఆరుగురు సహాయోద్యోగులు గ్రామాలలో పర్యటించి అన్ని నాణెములు శిలాశాసనములు వ్రాతపతులు ఆంధ్రుల సంస్కృతికి చరిత్రకు సంబంధించిన వాటిని సేకరిస్తారు

సర్కిస్‌కు చెందిన గోలకొండ కోటలో కుతుబ్ షాహి సమాధులు వీడును ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వ రక్షణలో ఉన్నాయి ఈ నెలాఖరుకువాటి నిర్వహణ బాధ్యతలను రాష్ట్రప్రభుత్వానికి వొప్పగిస్తారని తెలుస్తూంది గోలకొండవద్ద ఏర్పాటు చేయాలని సంకల్పించిన యాత్రా విహార కేంద్రం యొక్క బాధ్యతలలో శిల్పవిజ్ఞానం గల కళా ఖండాల సేకరణ ఒకటి కేంద్ర ప్రభుత్వం రు 8 1 లక్షలు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కృషిని నిర్వహణ సముచితమైన స్థాయిలో ఆర్థిక సహాయం చేస్తుంది

ఈ యాత్రావిహార కేంద్రంలో ఒక వస్తుప్రదర్శనశాల అతిథిగృహం, బాలల పార్కు నెలకొల్పాలని సంకల్పించారు రాష్ట్రంలో లభించే శిల్పకళాఖండాలు, త్రవ్వకంలో దొరికే వివిధ వస్తుసామగ్రిని ఈ మ్యూజియంలో ప్రదర్శిస్తారు పైన పేర్కొనిన ఏడు సమాధులు 40 యకరాల స్థలంలో ఉన్నాయి యాత్రావిహార కేంద్రం నిమిత్తం అదనంగా 60 యకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు

రాష్ట్రంలోని ప్రతిజిల్లా ముఖ్య పట్నంలోను ఒక వస్తుప్రదర్శనశాలను నెలకొల్పాలని పురాతత్వశాఖ సంకల్పించింది వస్తుతం అనంతపూర్‌లో ఒక వస్తు ప్రదర్శనశాలను నిర్మిస్తున్నారు

పంజాబ్‌లో వరదలు

(1వ పేజీ తరువాయి)

వరదలాని శ్రీ శాస్త్రి సూచించారు

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాక్టర్ కె యల్ రావు, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్, రాష్ట్రమంత్రులు శ్రీ దర్బారాసింగు, రజాక్ రాం పలువురు అధికారులు ప్రధానితోకలిసి విమానంలో పయనించారు

ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగు, డాక్టర్ కె యల్ రావు ప్రణాళికా సంఘంఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతాలతో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ చర్చలు జరిపారు

వరద నీరును తొలగించే సమస్య పరిశీలనకై శ్రీ అశోక్ మెహతా, ప్రణాళికా సంఘ సభ్యుడు ప్రొఫెసర్ ధాకర్ త్వరలో పంజాబ్ సందర్శించనున్నారు

వరదల మూలంగా నిర్వాసితులైన వారికి వసతి కల్పించడానికి రక్షణ మంత్రిత్వశాఖ 4 వేల గుడారాలు ఇస్తుందనీ, 3 లక్షల బస్తాల పాలిథీన్ సరఫరాకు 'కెర్' సంస్థ ఏర్పాటు చేస్తున్నదని శ్రీ రాంకిషన్ తెలియచేసారు 8 వేల టన్నుల గోధుమను కేంద్ర ప్రభుత్వం పంజాబ్‌కు పంపుతున్నది

రామేశ్వర్‌పల్లి

శిక్కనూరు, సెప్టెంబర్ 1

ఇక్కడికి అరమైలుదూరంలో ఉన్న రామేశ్వర్‌పల్లిగ్రామంలో కేంద్రపాఠశాలలో మధ్యాహ్న భోజనపథకం కల్పించినట్టు తెలుస్తున్నది

ప్రజావాణి

వేములవాడ పాఠశాలస్థితి

ఆర్యా!

ఇక్కడి పాఠశాలలో స్థానిక ఉపాధ్యాయులే ఎక్కువ. ఐనంతమాత్రాన ఎవరికీ ఎలాంటి అభ్యంతరము ఎందుకుంటుంది.? కాని ఒకటి ఆలోచించాల్సి వుంది. ఇంతకాలంగా స్థానికులే ఉపాధ్యాయులుఅయివుండి సూటాస్కూలును చాగుపరుచుకోలేక పోతున్నారంటే శోచనీయం. అదిగాక ఈ పాఠశాలకు గ్రామంలో నేగాక జిల్లా లో కూడా వున్నట్టి మంచిపేరు ఈనాటెందుకు కొరవయింది?

ఇక్కడివిద్యార్థులు ఏ రంగంలో ముందంజవేశారో యోచిస్తే శూన్యమనే తేలుతుంది. ఎన్నోసంవత్సరాలుగా యిక్కడ ఒకేఒక గేమ్సు టీచర్ వున్నాడు. కాని విద్యార్థులు స్కేటింగుంటున్నది ఏమిటి, జిల్లాస్థాయిలో ఈ మధ్య ఎప్పుడయినా ప్రథమ, ద్వితీయ బహుమతులనందుకున్నారా? జిల్లాస్థాయి పోటీలలో కొన్ని సంవత్సరాలు అసలు పాల్గొననుకూడా లేదు.

పాఠశాల భవన నిర్మాణార్థమంటూ వీరు నాయకుల సాహాయంతో ప్రోగు చేసిన విరాళ మెంత?

పాఠశాలలో ప్రవేశాన్ని కోరే విద్యార్థులవద్ద వీరు ఎన్నో సంవత్సరాలుగా స్కూల్ భవన నిర్మాణమంటూ వసూలు చేసిన డబ్బు ఎంత వరకు సద్వినియోగం చేయబడింది?

ఈ విరాళాలు ప్రోగుచేయడానికే ప్రత్యేకంగా ఉన్నట్లు ఒక పోషకసంఘం వుంటుంది. దీనికి విద్యార్థుల ప్రవేశ సమయంలో తప్పితే మరేపని వుండదు.

పాఠశాల నుండి తమ తమ సర్టిఫికెట్‌లను తీసికెళ్ళే విద్యార్థుల నుండి కూడా పాఠశాల భవన నిర్మాణాలంటూ వసూలు చేసింది ఎంత?

ఈనాడు ప్రభుత్వం విరాళాలు విద్యార్థుల నుండి తీసుకోవద్దంటే ఎన్నో రోజులుగా ఒక సాంప్రదాయంగా వుంటూ వస్తున్న దానిని ఒకే మాటు ఎలా మార్చుకుంటారు?

ఈ విషయాన్ని శ్రీ ఈశ్వర్‌గారి సరహారి శర్మగారికి తెలియదు కాబోలు "నాకు తెల

స్కూళ్లలో గణితం, సైన్సుల బోధన ఆధునికం చేయడానికి పథకం

యునెస్కో నిపుణుల బృందం సిఫార్సులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 పిటిఐ

దేశంలోని స్కూళ్ళలో సైన్స్, గణితం బోధనను ఆధునికం చేయడానికి యునెస్కో బృందం ఒకపథకం రూపొందించినది.

రష్యా నుండి ఏడుగురు అమెరికాకు చెందిన ఇద్దరు ప్రముఖ శాస్త్రజ్ఞులతో కూడుకొన్న ఆబృందం ఇండియా ఆర్థిక వ్యవస్థ, సంస్కృతి, ఆరోగ్యసౌకర్యాల అభివృద్ధికిగాను స్పెషలిస్టులను సిద్ధపర్చడానికి వీలుగా పెక్కు సిఫార్సులు చేసినది.

అమెరికాకుచెందిన సభ్యులు వేర్వేరు నివేదికలు సమర్పించారు.

ఈ నిపుణులు యునెస్కో సాంకేతిక సహాయ ఒప్పందం క్రింద ఈ సంవత్సరారంభంలో మూడు నెలలు ఈదేశంలో గడిపారు.

ఈ నివేదిక ఇప్పుడు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ పరిశీలనలో ఉన్నది.

హైస్కూలు తరగతులలో సైన్స్ కోర్సులు చదివే విద్యార్థుల సంఖ్యను 1966 నుండి రెట్టింపు చేయాలని ఈ వేదిక సిఫార్సు చేస్తున్నది.

కొడకండ్ల పంచాయతీ స్థాయి సంఘ సభ్యులు

కొడకండ్ల, సెప్టెంబర్ 1

వరంగల్ జిల్లాలోని కొడకండ్ల పంచాయతీ సమితి సాధారణ సర్వసభ్య సమావేశం ఆగస్టు 26వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగింది. వివిధ స్థాయి సంఘములకు దిగువ పేర్కొనినవారు సభ్యులుగా ఎన్నికైనారు.

1వ స్థాయి సంఘం

ఎక్స్ అఫిషియో సభ్యులు: శ్రీయుతులు కె. వరదారెడ్డి, వి. వాసుదేవరెడ్డి, మండా సోమయ్య, పి. సోమనరసింహారెడ్డి, కో-ఆప్టెడ్ సభ్యులు: నల్లగట్టుపంతులు (కడవెండి), పి. రాంప్రభాకరరావు (రామన్నగూడెం).

2వ స్థాయి సంఘం

ఎక్స్ అఫిషియో సభ్యులు: శ్రీ జి. శంకరయ్య, శ్రీ డి. రాజేశం, శ్రీ కోటాపోమరెడ్డి, శ్రీ తిరుమలాచార్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, శ్రీ కె. పుట్టయ్య (బొమ్మెర, శ్రీ కె. ఆగిరెడ్డి (కొడకండ్ల)

3వ స్థాయి సంఘం

ఎక్స్ అఫిషియో సభ్యులు, శ్రీ కె. రామచంద్రం, శ్రీ ఎ. శివరావు, శ్రీమతి [illegible] రమ్మ (మహిళ) శ్రీ దంట్లపల్లి [illegible]య్య (ఎస్. సి. సభ్యుడు) కోఆప్టెడ్ సభ్యులు, శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి (దేవగిరి) శ్రీ దుర్గయ్య (చెన్నూరు)

4వ స్థాయిసంఘం

ఎక్స్-అఫిషియో సభ్యులు, శ్రీమతి నల్లా వజ్రమ్మ, శ్రీమతి వి. మోహినమ్మ (మహిళాసభ్యులు) శ్రీ జి. వెంకయ్య, శ్రీ వి. కిషన్ రావు కోఆప్టుచేసినమహిళా సభ్యులు, శ్రీమతి పి. సరస్వతమ్మ (కాశాపూర్) శ్రీమతి సి. ప్రమీలాదేవి (మద్దూర్ కలాన్)

5వ స్థాయి సంఘం

ఎక్స్ అఫిషియో సభ్యులు: శ్రీఅందె కోమరయ్య, శ్రీ దంతాలపల్లి ఎల్లయ్య (ఎస్. సి. సభ్యులు). శ్రీ డి. జనార్దన రెడ్డి, శ్రీ వి. నరసింహారెడ్డి. కో ఆప్టెడ్ సభ్యులు: శ్రీ దంతాలపల్లి మట్టయ్య (వడ్డెకొత్తపల్లి). శ్రీ నల్లా నరసయ్య (నిర్మల్)

6వ స్థాయి సంఘం

ఎక్స్అఫిషియో సభ్యులు: శ్రీ బి. వేంకటరెడ్డి, శ్రీ శ్రీరాం అప్పయ్య, శ్రీ ఎల్. మనోహరరెడ్డి, శ్రీ గోపత్తెయ్య, కోఆప్టెడ్ సభ్యులు: శ్రీ జి. మల్లయ్య (ఎడునూతుల) శ్రీ కె. నరేంద్రరావు (రామవరం).

7వ స్థాయి సంఘం

ఎక్స్అఫిషియో సభ్యులు: శ్రీ కె. మధుసూదనరావు. శ్రీ జి. నరసింహారావు, శ్రీ సి. అప్పలాచార్యులు శ్రీ కె. రామోదరరెడ్డి. కోఆప్టెడ్ సభ్యులు: శ్రీ వి. రంగారెడ్డి (మండ్లాయి). శ్రీ వి. సోమారెడ్డి (గొల్లపల్లి)

కరీంనగర్, వరంగల్ జిల్లాలలో వర్షాభావం

హైదరాబాద్, సెప్టెంబర్ 1

తెలంగాణా ప్రాంతంలోని కరీంనగర్, వరంగల్ జిల్లాలలో వర్షాభావం వల్ల ప్రత్యేకంగా రైతులు ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర సహకార శాఖా మంత్రి శ్రీ కోట రామస్వామి చెప్పారు.

నవ్యసాహితి సమితి ఏర్పాటు చేసిన కృతి సమర్పణ సభలో మంత్రి ప్రసంగిస్తూ సరిగ్గా అప్పుడే వర్షం కురవటం ఒక శుభ సూచన అన్నారు ఈవర్షాలు రైతులకు ఎక్కువ హర్షదాయకం అని ఆయన చెప్పారు.

అక్టోబర్‌లో నల్లవాగు ప్రాజెక్టు ప్రారంభోత్సవం

జహీరాబాద్, సెప్టెంబర్ 1

నల్లవాగుప్రాజెక్టు ప్రారంభోత్సవం అక్టోబర్ నెలలో జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ గజానుఖాదర్ అలీఖాన్ [illegible] పర్యటనలో తెలిపారు

ట్రాన్సిస్టర్ టెలివిజన్

లండన్, సెప్టెంబర్ 1

ఎక్కడికి పడితే అక్కడికి తీసుకు వెళ్ళడానికి వీలైన ట్రాన్సిస్టర్ టెలివిజన్ సెట్‌ను బ్రిటన్‌లో తయారు చేసినారు. దీనిలో 11 అంగుళాల తెర ఉంటుంది. లండన్‌లో ఇటీవల దీనిని ప్రదర్శించారు. బొమ్మలు చక్కగా కనిపించినవి దీనిలో టెలిస్కోపిక్ యాంటెన్నాలు ఉన్నాయి.

"హైదరాబాద్ బంద్" ఉరేగింపుపై పోలీసు లాఠీచార్జి

సిటిజన్స్ ఫుడ్ కమిటీ విమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 1

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలోని వర్తకులు, దుకాణదారులు "హైదరాబాద్ బంద్" దినోద్యమాన్ని జయప్రదంగా నిర్వహించినందుకు వారిని అభినందిస్తూ, మొన్న సాయంత్రం ఇక్కడజరిగిన సిటిజన్స్ఫుడ్ కమిటీ సమావేశంలో తీర్మానించారు.

"హైదరాబాద్ బంద్" దినంనాడు ఆగస్టు 26న నగరపౌరులు శాంతియుతంగా నిర్వహించిన ఊరేగింపుపైన పోలీసులు అకారణంగా, నిర్దేతుకంగా లాఠీచార్జికి పూనుకొనినందుకు ఈ చర్యను నిరసిస్తూ మరొక తీర్మానం ఆమోదించారు.

కర్నూలులో వాణిజ్య మండలి స్థాపనకు నిర్ణయం

కర్నూలు, సెప్టెంబర్ 1

నిన్న జిల్లా కాంగ్రెసు భవనంలో పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలు శ్రీ పేలాల కొండయ్య అధ్యక్షతననమావేశమై కర్నూలులో వాణిజ్య మండలి ఏర్పాటు చేయాలని, దానికి "కర్నూలు కామర్సు ఛేంబర్" అని నామకరణం చేయాలని తీర్మానించారు.

ఈ సంఘం కార్య నిర్వహణకు తగు నియమాలను రూపొందించేందుకు పది మంది సభ్యులతో ఒక అడ్‌హాక్ సంఘం ఏర్పడింది.

ఈ సమావేశాన్ని శ్రీయుతులు మూళ్ళికాంజీ వాన్జీలాయి. కె. రామమూర్తి ఏర్పాటు చేశారు.

శ్రీ కె. రామమూర్తి వందన సమర్పణం చేశారు.

ప్రధానితో షీలు ఆవో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్, 1 (పిటిఐ)

నాగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ షీలు ఆవో నిన్నఇక్కడ ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రిని కలసుకొన్నారు.

నాగా ప్రాంతంలో యుద్ధవిరమణ, అజ్ఞాతవాసంలో ఉన్న నాగా విద్రోహులతో శాంతి సంప్రదింపులకు సంబంధించిన అనేక విషయాలపై వారిద్దరు చర్చలు జరిపినట్టు భావిస్తున్నారు.

అస్సాం, నాగా రాష్ట్రాల గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్ నేడు హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను కలసుకొన్నారు.

శ్రీ షీలు ఆవో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగును, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ వై. డి. గుణదేవియాను కూడా కలుసుకొన్నారు.

సదాచార సమితిలో చేరడానికి కేంద్ర ఉద్యోగులకు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

సంయుక్త సదాచార సమితిలో చేరడానికి కేంద్రప్రభుత్వం తమఉద్యోగులకు అనుమతి ఇవ్వడానికి నిశ్చయించింది.

అధికారవిధుల నిర్వహణకు ఏవిధంగా ప్రతిబంధకంగా ఉండరాదన్న షరతుపై అనుమతి మంజూరు చేస్తారు.

సదాచార సమితిలో చేరిన ప్రభుత్వోద్యోగులపై ఫిర్యాదులు చేయరాదని నిషేధం విధించారు.

ప్రణాళికా ప్రచారకార్య కలాపాలను పరిశీలించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ నియమించిన కమిటీ సభ్యులు నగరానికి వచ్చిన సందర్భంగా గత నెల 28 న ప్రణాళికా ప్రచార ప్రాంతీయ కార్యాలయంలో అధికారులతో చర్చించి నప్పటిదృశ్యం

హుస్నాబాదు పంచాయతీ సమితి స్థాయిసంఘాల ఎన్నికలు

హుస్నాబాదు, సెప్టెంబరు 1

హుస్నాబాదు పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశంలో 7 స్థాయి సంఘాల ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులు శ్రీ వి. ముందరెడ్డి యీ సమావేశానికి అధ్యక్షతవహించారు. శాసనసభ్యులు శ్రీ వి. లక్ష్మీకాంతారావుతో పాటు మొత్తం 59 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

1వ స్థాయిసంఘం ఎన్నికలు మాత్రం రహస్యబ్యాలెటుద్వారా జరిగినది. మిగతా స్థాయి సంఘాల ఎన్నికలుఅన్నీ ఏకగ్రీవంగా జరిగినవి. యీ క్రిందివారు ఎన్నుకోబడినారు:

1వ స్థాయి సంఘం

శ్రీ జి. నరసింహారెడ్డి (చిగురుమామిడి) శ్రీ యం. రాజిరెడ్డి (యిందూరు) శ్రీ కె. వెంకటరాంరెడ్డి (అంతకర్యాట) శ్రీ శ్రీరంగారావు (పొలంపల్లి) శ్రీ జగన్ మోహన్ రెడ్డి (కోహెడ) శ్రీ టి. లింగారెడ్డి (తంగల్లపల్లి.)

2వ స్థాయి సంఘం

శ్రీ వి. హన్మయ్య, (కూచనపల్లి) శ్రీ రాఘవరెడ్డి (కాచాపురం) శ్రీ కె. లింగయ్య (సముద్రాల) శ్రీ యస్. వెంకటనరసింహారెడ్డి (రామంచ) శ్రీ కాసర్ల వీరయ్య (హుస్నాబాదు) శ్రీ కేశవస్వామి (కొకొండ).

3వ స్థాయి సంఘం

శ్రీ యస్.మల్లయ్య(హుస్నాబాదు) శ్రీమతి బుచ్చమ్మ (నవాపేట) శ్రీ మల్లారెడ్డి (పొరండ్ల) శ్రీ ఎ. మల్లారెడ్డి (యింజపల్లి) శ్రీ రాంరెడ్డి మల్లాపురం) శ్రీ జె. కమల్కారరావు (రెగొండ)

4వ స్థాయి సంఘం

శ్రీమతి అనసూయ (హుస్నాబాదు శ్రీమతి జయప్రద (సుందరగిరి) శ్రీమతి బుచ్చమ్మ. (నవాపేట) శ్రీ సి. హెచ్. వెంకయ్య (సుందరగిరి) శ్రీ సి. హెచ్. మల్లారెడ్డి. ముదిమానిక్యం, శ్రీమతి అయిలమ్మ (నేదునూరు)

5వ సాయిసంఘం

శ్రీయస్. మల్లయ్య హుస్నాబాద్ శ్రీ జి. వెంకటయ్య(రామవరం) శ్రీ కె. రాజిరెడ్డి(పొట్లపల్లి) శ్రీ కొమరయ్య చెంకెర్ల) శ్రీయస్.యెల్లయ్య(హుస్నాబాదు)శ్రీయస్.మొండయ్య(పర్కపల్లి

6 వ స్థాయిసంఘం

శ్రీ ఎ. వెంకటరెడ్డి (పొతారం) శ్రీ దశరథరెడ్డి (ముల్లనూరు) శ్రీ టి.వెంకట కృష్ణారెడ్డి (బస్వాపురం) శ్రీ బి. రాజిరెడ్డి (కేకొండ) శ్రీ పి. మల్లారెడ్డి (గుండారెడ్డిపల్లె) శ్రీ రాంరెడ్డి (గండిపల్లె)

7 వ స్థాయిసంఘం

శ్రీ కృష్ణారెడ్డి (తంగల్లపల్లి)శ్రీ ఎ. మల్లయ్య (జనగామ) శ్రీ లచ్చిరెడ్డి (మన్నంపల్లి). శ్రీ ఆర్. వి.మాధవరావు (రామవరం) శ్రీ జి.వెంకటరెడ్డి(ఉల్లంపల్లి). శ్రీ కృష్ణారెడ్డి (మొగిలిపాలెం)

తంతి, తపాలాశాఖ సిబ్బందికి చౌకడిపోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

తంతి, తపాలాశాఖ సిబ్బంది సౌకర్యార్థం, తంతి, తపాలాశాఖ కార్యాలయాలలోనే ప్రభుత్వ చౌకడిపోలను ఏర్పాటు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరాలని తపాలాశాఖ మండలాధిపతులకు ఉత్తర్వులు జారీ చేయవలసిందని కేంద్రకమ్యూనికేషన్లమంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా తంతి,తపాలాశాఖ నిర్వహణ, మండలికిసూచించారు.

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి యిటీవల వీళాలో పరదలకులోనైన ప్రాంతాలను సందర్శించారు. సిబ్బందికి చౌకడిపోలు ఏర్పాటు చేసేందుకు తంతి, తపాలా కార్యాలయాలలోనే స్థలం కేటాయించాలని ఆయన అక్కడి కక్కడే అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

కర్నూలుజిల్లాపుగ్రాంటు

కర్నూలు, సెప్టెంబర్ 1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1964-65 సం॥మునకు అభివృద్ధి పథకాల క్రింద జిల్లా పరిషత్తులకుగాను రు. 32 లక్షలు మంజూరు చేసింది. అందులో రు. 2,20,000 లు కర్నూలు జిల్లాకు లభిస్తాయి.

అణ్వస్త్రాలు ఉత్పత్తికి యత్నిస్తున్నామనడం అర్థరహితం

పాకిస్తాన్ వార్తాసంస్థ ప్రకటనపై ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 (పిటిఐ)

ఇండియా అణ్వాయుధాల ఉత్పత్తికి సన్నాహాలు చేస్తున్నదంటూ పాకిస్తాన్ ప్రకటించడం "అర్థరహిత మైనది" విషయమని విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ ప్రతినిధి నిన్న అభివర్ణించారు.

ఇండియా ఈనాడు రూపొందించవలసినదానికి రెండు, మూడు ఆటంబాంబులు ఉత్పత్తి చేయకలిగిన స్థితిలో ఉందనీ ప్రతివేటా కనీసం 50 బాంబులు ఉత్పత్తి చేయడానికి రహస్యంగా పథకాలు వేస్తున్నారని పేర్కొంటూ పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ గత వారంలో ఒక వార్తను ప్రకటించింది.

నిజామాబాద్ పరిషత్ కోఆప్ సభ్యుల ఎన్నిక

తిరుగుబాటుదారులకు స్థానం కల్పించే అవకాశం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, సెప్టెంబర్ 1

నిజామాబాద్ జిల్లా పరిషత్‌లో సభ్యులుగా కోఆప్టు చేసుకోవటానికి దాఖలు చేసిన 8 నామినేషను పత్రాలను స్థానిక జిల్లా కలెక్టరు ఆగస్టు 31న పరిశీలించిన తరువాత ఆమోదించబడినాయనిపరిషత్ కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రారెడ్డి వల్ల తెలుస్తూంది. నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన ఎనిమిది మందిలో ఆరుగురు అధికార కాంగ్రెస్ అభ్యర్థులని, మిగతా ఇద్దరు తిరుగుబాటు వర్గానికి చెందినవారని పాఠకులకు సుపరిచితం. రెండు జనరల్ స్థానాలకు పోటీలేనందువల్ల శ్రీయుతులు కె. రాజారెడ్డి, కె.వి. గంగాధర్‌లు కోఆప్టెడ్ సభ్యులుగా ఎన్నికైనట్టు లాంఛనప్రాయంగా ప్రకటిస్తారు. సెప్టెంబర్ 11న రెండు హరిజన్ స్థానాలకు రెండు మహిళా స్థానాలకు, సెప్టెంబర్ 10 లోపల ఎవ్వరూ ఉపసంహరించుకొనక ఎన్నికలు జరుగుతాయి. అధికార కాంగ్రెస్ నియమించే వారినుండి ఒక హరిజన్ అభ్యర్థి, ఒక మహిళా అభ్యర్థి నామినేషన్‌లు ఉపసంహరించుకొని తిరుగుబాటు దారులకు అవకాశం కలిగిస్తారని వదంతిగా వుంది.

పోచంపాడు వద్ద త్వరలో చౌకడిపో ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, సెప్టెంబర్ 1

జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ త్వరలో పోచంపాడువద్ద ఒక చౌకడిపోను ప్రారంభిస్తుందని జిల్లా సప్లై అధికారి శ్రీ శ్రీనివాసన్ వల్ల తెలుస్తూంది. స్థానిక ఆహారధాన్య వర్తకుల సిండికేట్ నగరంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న 16 చౌకడిపోలు గాక, కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ అదనంగా మరి నాలుగు చౌకడిపోలను ప్రారంభిస్తుంది. బియ్యపు నిలవలను వృద్ధిచేయటానికి స్థానికజిల్లా కలెక్టర్ శ్రీ బి. ఎన్. రామన్ తీవ్రమైన కృషి చేస్తున్నారు. రాష్ట్రపు ధాన్యం నిలవల నుండి ఈజిల్లాకు కేటాయించిన కోటా చేరటంలో ఆలస్యం జరుగుతున్నందువల్ల స్థానిక నిలవలను పెంచవలసిన అగత్యం ఏర్పడింది.

పరకాలమున్సిపాలిటీలో ఏ పార్టీకి మెజార్టీలేని పరిస్థితి

(ఆంధ్రభూమి విలేకరి)

పరకాల, సెప్టెంబర్ 1

పన్నెండుమంది సభ్యులుగల పరకాల పురపాలక సంఘంలో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ లేదు. జనసంఘానికి ఈ పురపాలక సంఘంలో మూడు స్థానాలు ఉన్నాయి. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. నరసింహారెడ్డి, స్వతంత్రపార్టీ జిల్లా కార్యదర్శి.

ప్రజలలోను, పురపాలక సంఘ సిబ్బంది సాధారణంగా ఒక విధమైన అసంతృప్తి కనిపిస్తూందని జనసంఘ వర్గ నాయకుడు, ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. చైర్మన్ ప్రవర్తనను ఆయన విమర్శించారు.

వరంగల్ జిల్లా పంచాయతీ అధికారి హఠాత్తుగా పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి మున్సిపల్ రికార్డులను, చెక్కుపుస్తకమును స్వాధీన పరచుకున్నట్టు తెలుస్తూంది.

ధాన్యం ఆక్రమణల్వ కేసులో నిందితులకు జామీన్ నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1

క్రిందటి శని, ఆదివారాలలో 698 బియ్యపు బస్తాలను స్వాధీనపరచుకున్న నలుగురు వ్యక్తులు దాఖలుచేసుకొనిన బెయిల్ దరఖాస్తులను నిన్నటిరోజున 7వ నగర మేజస్ట్రేట్ శ్రీసత్యకుమార్, నిరాకరించారు.

ఆహారధాన్యములకు సంబంధించిన అపరాధపరిశోధక సిబ్బంది గత శని, ఆదివారాలలో అనేక ప్రాంతాలలో దాడులు జరిపారు. వర్తకులు తమవద్ద ఉన్న బియ్యంనిలవలను హైదరాబాద్ జిల్లా కలెక్టరుకు తెలియపరచకుండా దాచిన అక్రమ బియ్యపునిలవలను పట్టుకోవటానికి ఈదాడులుజరిగినాయి.

అపరాధ పరిశోధక సిబ్బంది శనివారం నాడు మోహన్‌లాల్ రథిని అరెస్టు చేశారు. ఆయన దుకాణంలో లెక్కచూపకుండా వుంచిన 96 బస్తాలు పట్టుకొని సీల్ చేశారు. మరొక దుకాణాదారుగంగారాంరథి తప్పించుకొని పారిపోయినట్టు తెలుస్తూంది. హరిరాంరథి దుకాణంలో 81 బస్తాలు పట్టుకొనిసీల్ చేశారు. తాలాచంద్ గిడ్డంగిలో 408 బస్తాలు దొరికినాయి. అక్కడ కూడా వరుకును సీల్ చేశారు.

మొన్నటి రోజున ఆహార ధాన్యముల పరిశోధక సిబ్బంది అబ్దుల్‌గఫూర్ అధీనంలో అక్రమంగా నిల్వఉన్న 118 బస్తాలు పట్టుకున్నారు

1962వ సంవత్సరపు ఖారతరక్షణ నిబంధనలలో సెక్షన్ 125 (2) (3) సి.ఎల్ (6) నిబంధన 9 క్రింద ఆంధ్రప్రదేశ్ ధాన్యం, బియ్యం ప్రకటన, 1964వ సంవత్సరపు సరుకు సేకరణ ఉత్తరువు క్రింద వారిని అరెస్టు చేశారు.

ప్రాసిక్యూషన్ తరపున ఎ.పి.పి.ఒ శ్రీ ఎ.లచ్చయ్య హాజరైనారు.నిందితుల తరపున శ్రీయుతులుమనోహర్ సక్సెనా బి.సి. జైన్, పరిఫ్ మహమ్మద్, ఎం.ఆర్. శర్మ హాజరైనారు.

ప్రధానికి ఇష్టమైన వెనుక సీటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 (యు.ఎన్.ఐ)

ప్రధాని లాలిసారిగా నేడు విమాన ప్రయాణంచేసిన శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి బి.ఇ.పి. కేబిన్‌లో కూర్చోడానికన్న విమానం వెనుకభాగంలో ఉన్న సీటులో కూర్చోడానికి ఇష్టపడ్డారు.

పంజాబ్ వరద ప్రాంతాలను చూడటానికి వెళ్ళినప్పుడు ఈ సంఘటన జరిగినది.

అంచనాల సంఘం సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 1

అంచనాల సంఘం హైదరాబాదులోని శాసన సభాభవనాలలోని కమిటీ గదిలో సెప్టెంబరు 3 వ. తేదీన సాయంకాలం 3 గంటలకు సెప్టెంబర్ 4, 5 వ. తేదీలలో ఉదయం 10.30 గంటలకు సమావేశమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి వ్యవస్థ మండలి, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు సంబంధించిన 1964-65 వ. సంవత్సరపు బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తారు.

హిందీ, బెంగాలీ చిత్రాలకు ప్రశంస

మదరాసు, సెప్టెంబర్ 1 (రాయిటర్)

"జీవితాన్ని యథాతథంగాచిత్రించే" హిందీ, బెంగాలీ చిత్రాలను కేంద్ర సమాచార ప్రసారశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నిన్న ప్రశంసించారు.

నాన్‌బరుపెణ్ (తమిళం) వర్తనశాల (తెలుగు) సంతుకారాం (కన్నడ) అమ్మాయ్‌కన్ (మళయాళం) చిత్రాలకు ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేయడానికి ఏర్పాటైన సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

తెలుగు చిత్రం "లవకుశ"కు ప్రత్యేక బహుమతిఇచ్చారు. మద్రాసు ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ అధ్వర్యాన ఈ సభ జరిగినది.

జెమినీగణేశ్ (తమిళ) ఎన్. టి. రామారావు (తెలుగు) రాజ్‌కుమార్ (కన్నడ) ప్రేమ్‌నజీర్ (మళయాళం) ఉత్తమ నటులుగా నిర్ణయించబడినారు శ్రీ ఎస్. వి. రంగారావు 1963 సంవత్సరంలో ఉత్తమ కేరెక్టర్ యాక్టర్‌గా నిర్ణయించ బడినారు.

ఆర్. విజయ కుమారి (తమిళ్), కృష్ణకుమారి (తెలుగు), లీలావతి (కన్నడ), రాగిణి (మళయాళం) ఉత్తమ నటీమణులుగా నిర్ణయించబడినారు.

బాలనటులకుద్దేశించిన బహుమానం "కర్ణగం"లో నటించిన జెమీ శకీలాకు లభించినది.

తాయినగేశ్ (తమిళ్). తేలంగి (తెలుగు), బాలకృష్ణ (కన్నడం), అంగూర్ బా (మళయాళం) ఉత్తమ సహనటులుగా బహుమతి పొందారు.

[illegible] తెలుగు తమిళం రెంటి [illegible] చేసినందుకుగాను ఇవ్వబడుతుంది అభినందించారు. [illegible] గాయకులలో పి.బి.శ్రీనివాస్ (తెలుగు) టి. ఎమ్. సౌందరరాజన్ (తమిళ్) బహుమతులు పొందారు.

325 మంది ఉద్యోగులపై అవినీతి నేరాల విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

కేంద్రీయ పరిశోధనశాఖ తాలూకా ఎ.సి.బి. పోలీసు సంస్థ విభాగం, ప్రభుత్వ సర్వీసులలో అవినీతి నిర్మూలన లో భాగంగా, ఈయేడు జులై నెలలో 325 మంది ప్రభుత్వోద్యోగుల మీద రహస్యంగ విచారణలు జరిపింది. ఈ 325 మంది ప్రభుత్వోద్యోగులలో 29 మంది గజిటెడ్ ఆఫీసర్లు. పది సంస్థలలో ప్రభుత్వోద్యోగులను లంచం పుచ్చుకుంటుండగా వారిని పట్టుకోవడం సంభవించింది.

దుష్ప్రవర్తన, కట్నం, మోసం మొదలైన నేరాలకు ఈ నెలలో ఒక గజిటెడ్ ఆఫీసరునూ, 16 మంది ప్రభుత్వోద్యోగుల మీద నేరం మోపి విచారణ స్థానంలో విచారించటం జరిగింది. అనుభవ పూర్వక శిక్షణకు గాను విద్యా ఉపకార వేతనాల పథకం క్రింద విద్యామంత్రిత్వ శాఖ మంజూరు చేసిన విద్యా ఉపకార వేతనాలలో ఖర్చు చేయగా మిగిలిన రూ॥ 2000 డబ్బును సెంట్రల్ ప్యూయల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాఖకు మాజీ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరూ, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనామండలిలో సీనియర్ ఎకౌంటెంట్, అక్రమంగా వినియోగించుకున్నందుకు, వారిమీద నేరం మోపి న్యాయస్థానంలో విచారించటమైంది. అనుభవపూర్వకశిక్షణకుగానువిద్యా ఉపకార వేతనాల పథకం క్రింద సాంకేతిక పట్టభద్రులకు, వారివారి పాఠ్యాంశాలలో, వైజ్ఞానిక, పారిశ్రామికపరిశోధన మండలి శాఖకు వివిధ పరిశోధన శాఖలలో శిక్షణ యిస్తారు.

ఉత్తర రైల్వేలో ఒక స్టేషను మాస్టరూ, ఒక గుడ్స్‌క్లర్క్, ఉక్కు రోలింగు మిల్లుల మేనేజరు ఒకరు కుట్ట పన్ని ఒక రైల్వే వాగన్ లో వచ్చిన రు. 16,000విలువచేసేయినుప పలకలను అక్రమంగా వినియోగించుకున్నందుకు వారిపై నేరం మోపి విచారించారు.

దుష్ప్రవర్తన, అవినీతి నేరాలకు గాను అధికారులపై డిపార్టుమెంటుల ద్వారా చర్యలు తీసుకోటానికి, ఈ శాస్త్రీయ పోలీసుసంస్థ విభాగం నేర్పేయు డిపార్టుమెంటులకు 95 కేసులనునివేదిక పంపింది.

సరిహద్దు ప్రాంతాలలో చేతి వృత్తుల అభివృద్ధికి కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

నేఫా, నాగాలాండ్, ఉత్తర ప్రదేశ్‌లో కొండప్రాంతాలు, పంజాబు, హిమాచల ప్రదేశ్‌లలోని సరిహద్దు ప్రాంతాలలో చేతివృత్తుల అభివృద్ధి నిమిత్తం చేతివృత్తుల వ్యవహారాల మండలి ఒక క్రొత్తకార్యక్రమం ప్రారంభించింది.

ఈ మండలి 1963-64 లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలపై జరిపిన సమీక్షనుబట్టి గత సంవత్సరంలాగానే ప్రస్తుత సంవత్సరంలో చేతయారీ వస్తువుల ఎగుమతులలో చెప్పుకోదగిన పెరుగుదల కన్పించిందనీ, ఈ సంవత్సరం అదనంగా 8.55 కోట్ల విలువచేసే చేతయారీ వస్తువులు విదేశాలకు ఎగుమతి అయ్యాయనీ తెలుస్తున్నది.

1963-64 లో మొత్తం రూ. 30 కోట్లకు పైచిలుకు విలువ చేసే తయారీ వస్తువులు ఎగుమతిఅయ్యాయి. దేశంలో వివిధ ప్రాంతాలలో ఈ మండలి నెలకొల్పిన అనేక విక్రయశాలలలో కూడా చేతయారీ వస్తువుల అమ్మకం పెరిగింది. ఈ విక్రయశాలలలో మొత్తం రూ. 3 కోట్లు విలువ చేసే వస్తువులు అమ్ముడుపోయాయి.

చేతయారీ వస్తువులే ఎగుమతులను పెంపొందింప చెయ్యడానికి ఈ మండలి వివిధ కార్యక్రమాలను అమలుజరిపింది.

బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ నగరాలలో ఏర్పాటైన నాలుగు ప్రాంతీయ నమోనాల తయారీకేంద్రాలలో 12 రకాల చేతివృత్తులకు సంబంధించిన 900 నమోనాలు రూపొందించబడినాయి వీటిలో అనేక క్రొత్త వస్తువులవల్ల వివిధ మార్కెటింగ్ సంస్థలు ఆసక్తి కనబరచాయి వీటిలో కొన్నిటిని ఎన్నికచేసి ప్రదర్శన అమ్మకం నిమిత్తం న్యూయార్కులో జరిగిన ప్రపంచ ప్రదర్శనానికి పంపడం జరిగింది

అమెరికా నుండి తెప్పించిన అలచందల పంట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

పప్పుగ్రాసానికి బాగానికల్పే రెండు క్రొత్త అలచంద రకాలను అమెరికా నుండి తెచ్చి, పంజాబు, మధ్యప్రదేశ్, బిహార్, పశ్చిమబెంగాల్, మైసూరు, గుజరాత్, మద్రాసురాష్ట్రాలలోను ఢిల్లీలోనూ పెంచి చూడగా మంచి ఫలితాలు కనుపించాయి. ఈ రెండు క్రొత్త రకాల పేర్లు- "ఇసి-4216", "చినెగ్రా", ఇందులో మొదటిది 45 రోజులలో పండుగా పెరుగుతుంది.

వివిధ పరిశీలన ఫలితంగా "ఇసి-4216" రకం సగటున హెక్టారు (2-5 ఎకరాలు)కు 45 రోజులలో 170 క్వింటాలుల ఆకును, 60 రోజులలో 240క్వింటాలుల ఆకును,75 రోజులలో 326క్వింటాలుల ఆకును ఇవ్వగా, "చినెగ్రా రకం" హెక్టార్‌కు సగటున 45 రోజులలో 68 క్వింటాలుల ఆకును,60 రోజులలో 227 క్వింటాలుల ఆకును, 75 రోజులలో 325 క్వింటాలుల ఆకును ఇచ్చినట్లు తెలిసింది.

విత్తనాలు చల్లిన 65 రోజులకు "చినెగ్రా" రకం కాయలుకాచి, మరుసటి పంటకు, పలసిన విత్తనాలిస్తుంది, ఆ సమయానికి పప్పుని ఆకులు పప్పుగా లభిస్తాయిరూ. శీతాకాలం గడవాక వసంత రుతువులో నిరుపెట్టి పెంచడానికి, ఉత్తరాదినయితే వర్షపు నీటి ఆధారంగా పెంచడానికీ ఈ రెండు రకాలు అనువైనవి.

కొద్దిగా మారికి విత్తనాలు కావలసిన వారు "హెడ్ ఆఫ్ ది డివిషన్ ఆఫ్ ప్లాంట్ ఇంట్రడక్షన్, ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీ 12 అన్న చిరునామాకువ్రాసి పొందవచ్చును.

భారత వాణిజ్య నౌకలకు బ్రిటిష్ రేడియో పరికరాలు

లండన్, సెప్టెంబర్ 1

భారతనౌకా మండలికిచెందిన 11 వాణిజ్య నౌకలకు బ్రిటిష్ రేడియో పరికరాలను అమ్మనాగా ఇవి అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ తయారుచేసిన పరికరాలు వీటిని బ్రిటిష్ నివుణులే అమ్మినాగా రేవులో నౌకలకంట్రోల్, ఒక నౌకనుంచి మరొక నౌకకు ప్రసారాలకు ఈ పరికరాలు ఉపయోగపడుతవి



వైతిన పునరుద్భవ సంఘం అధ్వర్యాన యీనెల 6వ తేదీనాడు వుమెన్స్ కాలేజీలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో ప్రదర్శింపబడుతున్న "ది బ్రైట్ ఆస్ట్ సర్ ప్రైజ్" అనే సంగీత రూపకంలో ప్రధాన పాత్రధారిణి భారతీరావు, రచయిత్రులు డైయిసి మిస్త్రీ, కార్యకారోవె, ప్రేక్షకులను ఈ చిత్రంలో చూడవచ్చు

జయప్రకాశ్ ప్రకటనలు దేశసమైక్యతకు హానికరం

జనసంఘం కార్యదర్శి శ్రీ ఉపాధ్యాయ ఖండన

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 1 (పి. టి. ఐ)

ఇండియా- పాకిస్తాన్‌ల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపాలన్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సూచనను భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ విమర్శించారు.

కాశ్మీర్ విభజన సమస్యను తిరగతోడవలసిన అవసరమే లేదని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

జనసంఘం అధ్వర్యంలో నిన్న ఇక్కడ ఏర్పాటైన బహిరంగ సభలో శ్రీ ఉపాధ్యాయ మాట్లాడుతూ, అక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని చైనాకు కౌలుకు ఇవ్వాలని శ్రీ జయప్రకాశ్ చేసిన యీ సూచనను కూడా విమర్శించారు ఇట్టి ప్రకటనల వల్ల దేశ సమైక్యతకు భంగం వాటిల్లి కలదని పేర్కొంటూ, సుర్యాక్రమణ దాడికు భారతదేశం తలఒగ్గే ప్రసక్తే లేదని శ్రీ ఉపాధ్యాయ వక్కాణించారు.

రాష్ట్రంలో కలరా తగ్గుముఖం

హైదరాబాద్, సెప్టెంబర్ 1

గత జూన్ నెలలో రాష్ట్రంలో అంటువ్యాధుల అధికార ప్రకటన ఈ దిశవ విధంగా ఉన్నది.

కలరా:- తూర్పుగోదావరి, మెదక్, నిజామాబాదు జిల్లాలో చెదురు చెదురుగా వ్యాపించింది ఈనెలలో 63 మందికి యీవ్యాధి సోకగా 18 మంది మరణించారు గతనెలలో 211 మంది సోకగా 78 మంది మరణించారు వ్యాధిసోకిన ప్రాంతాలలో వైద్య శాఖ సిబ్బంది మొత్తం 3,726 కలరా నిరోధక ఇంజక్షన్లు వేశారు

మశూచి - అనంతపురం, చిత్తూరు, కడప తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా గన్నూలు కర్నూలు నెల్లూరు నిజామాబాదు, శ్రీకాకుళం, వరంగల్, పశ్చిమగోదావరి విశాఖపట్టణం జిల్లాలలో యీ వ్యాధి సోకింది ఈ ప్రాంతాలన్నిటిలో కలిపి మొత్తం 244 మందికి యీ వ్యాధిసోకగా 77 మంది మరణించారు గతనెలలో 218 మందికి సోకగా 72 మంది మరణించారు వ్యాధిసోకిన ప్రాంతాలలోనూ సోకే ప్రమాదం వున్నచోట్ల వైద్యశాఖ సిబ్బంది 6 296 ప్రాథమిక టీకాలతో సహా మొత్తం 44 075 టీకాలు వేశారు ఇవికాక అదనంగా 6 03 861టీకాలు- 58 935 ప్రాథమిక టీకాలతో సహా జాతీయ మశూచి నిర్మూలన కార్యక్రమం క్రింద వేయడం జరిగింది

ప్లేగు - ఈనెలలో చిత్తూరు జిల్లాలో ప్లేగువ్యాధి సోకిన కారణంగా మరణాలు ఏమీలేవు గతనెలలో కూడా ఏమీలేదు రాష్ట్రంలోని యితర జిల్లాలలో ప్లేగువ్యాధి సోకిన చాయలు కనిపించలేదు వైద్యశాఖ సిబ్బంది ప్లేగు సోకిన ప్రాంతాలలో ఆ వ్యాధి నిరోధక చర్యల్ని తీసుకున్నది

డిసెంటరీయా - ఈనెలలో హైదరాబాదులోని ఫీవర్ హాస్పిటలులో 48 కేసులను చేర్చుకోవడం జరిగింది

ఎంట్రిక్ జ్వరం - ఈనెలలో హైదరాబాదులోని ఫీవర్ హాస్పిటలులో 39 కేసులు చేర్చుకోబడ్డాయి

గేస్ట్రో ఎంటైటిస్ - మొత్తం రాష్ట్రంలో 832 మందికి యీ జబ్బు రాగా 119 మంది మరణించారు

ఆకుపచ్చసూర్యుడు

క్రాసోదార్- సెప్టెంబర్ 1

స్థానిక ప్రజలు బటేనల ఒక వింత ఎక్కడ [illegible] తుఫాను రేగిన అనంతరం 25 వ తేదీ ఉదయం సూర్యోదయం అవుతున్నప్పుడు సూర్యుడు సూర్యుని చుట్టూవున్న ప్రదేశమూ ఆకు పచ్చ రంగులో కనుపించాయి

సూర్యుడు ఉదయిస్తున్నప్పటి సూర్య కిరణాలు చక్కని గాలి పొరలోంచి చొచ్చుకొనివస్తూ వుండటం వల్ల యీ విధంగా ఆకు పచ్చ రంగులో కనబడుతున్నదని కారణం చెప్పబడుతున్నవి వాతావరణం సూర్యుని కిరణాలను గాజు కటకం వలె చీలగొడుతుంది

ఈ విధంగా "సూర్యుడు వివిధ వర్ణాలలో కనబడిన సందర్భాలు అనేకం వున్నాయి కొన్ని సంవత్సరాల క్రితం ఉత్తర కాకసస్‌లో సూర్యుడు సారాయి వర్ణంలో కనబడ్డాడు వాతావరణం ధూళితో నిండిపోవటంవల్ల యిలా కనబడ్డది కెనడాలో పెద్ద యెత్తున భవనాలు తగులబడిపోయిన కారణంగా 14 సంవత్సరాల క్రితం పశ్చిమ యూరప్‌లో సూర్యుడు నీలి వర్ణంలో కనబడ్డాడు

అజాగ్రతగా లారీనడిపిన డ్రైవరుకు 6నెలలజైలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1

నగర 7వ మేజిస్ట్రేట్ శ్రీ సత్యకుమార్ అహ్మదుల్లాబేగు అనే ఒక లారీడ్రైవర్ లారీని అజాగ్రతగా నడిపి ఒకవ్యక్తి మృతికారకుడైనట్టు చేసిన ఆరోపణను విచారించి అతనికి 6 నెలల కఠినశిక్ష, 2 వందల రూపాయల జరిమానా విధిస్తూ నిన్న తీర్పుచెప్పారు జరిమానా చెల్లించనిచో నిందితుడు మరో 2 నెలల జైలుశిక్ష అనుభవించాలని మేజిస్ట్రేట్ తీర్పులో ఆదేశించారు

గత జులై 22వ తేదీన రేగు ఒక లారీని గోషామహల్ నుండి పీల్‌ఖానా వైపుకు రోడ్డుకు కుడిప్రక్కగా వెగంగా నడుపుతూ ఎదురుగా సైకిల్‌మీద వస్తున్న నారాయణదాసును ఢీకొనడం జరిగినట్టు ఆరోపించబడినది ఈ సంఘటన ఫలితంగా నారాయణదాసు మృతి చెందాడు

చైనా వైమానిక దళాధిపతి పాక్ పర్యటన

కరాచీ, సెప్టెంబర్ 1 (ఎపి)

చైనా ఉపరక్షణమంత్రి చైనా వైమానిక దళాధిపతి జనరల్ లి యూ లోనాలుగు రోజుల అధికార పర్యటనపై నిన్న ఇక్కడికి వచ్చారు.

మాచన్‌పల్లిలో రైతుసంఘ సభ

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1

మాచన్‌పల్లి గ్రామంలో రాత్రి 9 గంటలకు రైతుసంఘం తరఫున బహిరంగ సభ జరగింది. సభకు అమ్మాలెడ్డి అధ్యక్షత వహించారు. సభకుముందు గ్రామములో ముఖ్యవీధుల గుండా వూరేగింపు జరిగింది.

తాలూకా రైతుసంఘంఅధ్యక్షులు ఎన్.బి. క్రిహరి ఉపన్యసిస్తూగ్రామంలో పెత్తందార్లు సాగిస్తున్న దోపిడీ దౌర్జన్యాలను వివరించారు. ప్రధాన కార్యదర్శి బాలకిష్టయ్య గౌడు మాట్లాడుతూ ప్రభుత్వము రైతులకోసం కేటాయిస్తున్న డబ్బు సామాన్యులకు అందటంలేదనీ అది గ్రామాలలో పరపతిగల పెద్ద భూస్వాములకే ముట్టుతున్నదని రైతు సంఘాలు స్థాపించి అవిధానానికి వ్యతిరేకంగా పోరాడాలని చెప్పారు. సుమారు 15 వందల ప్రజలు సభలో పాల్గొన్నారు తర్వాత ఆహారసమస్యపై ఆందోళనకు పిలుపు యిస్తు జెజె నినాదాలమధ్య సభ ముగిసింది

ఈ క్రిందివారిని రైతుసంఘ గ్రామ కమిటీగా ఎన్నుకున్నారు

లఖ్మారెడ్డి అధ్యక్షులు రాంచంద్రారెడ్డి కార్యదర్శి పుళనప్ప రాఘవరెడ్డి, జోగి చెన్నయ్య బండ్రెపల్లి కర్రెన్న గొల్ల సాయన్న జడల బాలయ్య పెద్దనత్తి నాగయ్య బాన్ రెడ్డి, యాట ఏరకన్న నత్తులు

పత్తికొండ సమితి గ్రామాలలో కలరా

(ఆంధ్రభూమి విశేషరి)

పత్తికొండ సెప్టెంబర్ 1

పత్తికొండ పంచాయతి సమితిలోని దేవనకొండ నేల తరమరి బండపల్లి గ్రామాలలో విషూచి వ్యాధి ఆగస్టు 18వ తేదీ నుండి తీవ్రంగా వ్యాపించింది

దేవనకొండ గ్రామంలో 32 మందికి వ్యాధిసోకింది 10 మంది చనిపోయారు నేలతల మరి గ్రామంలో యిద్దరికివ్యాధి సోకింది యిద్దరు చనిపోయారు బండపల్లి గ్రామంలో ఆరుగురికి వ్యాధి సోకగా ఐదుగురి చనిపోయారు

ప్రజారోగ్యశాఖ సిబ్బంది, స్థానికప్రజలు అదనపు హెల్తు ఇన్సుపెక్టర్ శ్రీయం ఆర్ మునిరత్నం జిల్లాకు హెల్తు ఇన్సుపెక్టరు శ్రీ ఐ రామప్ప ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద వ్యాధి సోకినగ్రామాలలో వ్యాధినిరోధక యింజక్షన్లు లేపన్లు ఇస్తున్నారు

మల్లిపల్లిగ్రామాభ్యుదయ సంఘం

మహ్మద్ ఖాసిం అధ్యక్షుడు ఎస్ హన్మాండ్లు కార్యదర్శి టి తుకారావు ఆటల కార్యదర్శి, జి రామయ్య సాంస్కృతిక కార్యదర్శి, ఎమ్ ఆనందం కోశాధికారి

సభ్యులు

ఎస్ శంకరయ్య కె నాగభూషణం టి రాంచందర్, ఎమ్ రాజన్న ఎమ్ రాజేశం కె ప్రతాపరెడ్డి, ఎస్ సత్తయ్య ఎస్ నాగభూషణం ఎస్ లింగయ్య ఎస్ రాజేశం ఎస్ వెంకటస్వామి

వెంకటేశ్వర వాచనాలయం

హైదరాబాద్ సెప్టెంబర్ 1

హైదరాబాదులో శ్రీ వెంకటేశ్వర వాచనాలయానికి ఆగస్టు 30వ తేదీ సాయంత్రం మున్సిపల్ శాస్త్రులకు శ్రీ జి వీరమల్లారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు

వాచనాలయ అధ్యక్షుడు శ్రీ యస్ వెంకటస్వామి అధ్యక్షతన సభా కార్యక్రమం జరుపబడినది

ఆర్మూరు విద్యార్థి సంఘం ఎన్నికలు

ఆర్మూరు సెప్టెంబర్, 1

ఆర్మూర్ జిల్లాపరిషత్ హాయ్యర్ సెకండరీపాఠశాల విద్యార్థి సంఘంఎన్నికలు ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగినవి. ఈడిగువ పేర్కొన్న విద్యార్థులు 1964,65 సంవత్సరానికి ఎన్నుకొనబడినారు

అధ్యక్షుడు జి హన్మంతరెడ్డి ప్రధాన కార్యదర్శి టి ఆర్ నరసాగౌడు సాంస్కృతిక కార్యదర్శి, కె వెంకటరమణ సహాయకార్యదర్శి అబుల్ పాలుసన్ క్రీడా కార్యదర్శి యల్ సత్యారెడ్డి.

భారత దేశానికి మరొక నూనెశుద్ధి కర్మాగారం

(జూలై 15వ తేదీనుండి, బరౌనీ నూనెశుద్ధి కర్మాగారంలో, శూన్య వాతావరణపు యూనిట్ (అత్యాధునిక రకం వాక్యూమ్ యూనిట్) ఉత్పత్తి ప్రారంభించింది. దాన్ని నిర్మిస్తున్న సోవియట్ ఇంజనీర్ల దళాధిపతి ఎమ్. టిమోఫీవ్ తో మా ప్రతినిధి ఇంటర్వ్యూ చేసి, ఆ నూనె శుద్ధి కర్మాగారపు నిర్మాణానికి, పనికి సంబంధించిన విషయాలను చర్చించారు.

టిమోఫీవ్, ఆ నూనె శుద్ధి కర్మాగారపు నిర్మాణానికి సంబంధించిన సమస్యలనూ, అభివృద్ధి చెందుతున్న భారత నూనె పరిశ్రమ నిర్మాణంలో సాంకేతిక సహకారపు ప్రాముఖ్యతను గురించీ వివరించాడు.

ఆ ఇంటర్వ్యూ వివరాలను యీ దినువ ఇస్తున్నాము.)

బరౌనీ నూనె శుద్ధి కర్మాగారాన్ని నిర్మిస్తున్న సోవియట్ ఇంజనీర్ల దళాధిపతి అయిన 45 ఏళ్ళ టిమోఫీవ్ చూడటానికి దాదాపు భారతీయుని లాగనే కనిపిస్తాడు. ఆయన్ని చూసిన వారు భారతీయుడేనని పొరపాటు పడతారు కూడా. సన్నగా అందంగా వుండే టిమోఫీవ్ ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడుతాడు. బరౌనీలో ఆయన 1962 జూన్ నెలనుంచీ పనిచేస్తున్నాడు అప్పుడాయన, ఆ నూనె శుద్ధి కర్మాగారపు ఉష్ణ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడానికి వచ్చాడు. భారత దేశంలో

ఓ. పి. మెహ్రోత్రా

ఆయన నిర్మిస్తున్నది ఇదేమొదటిదికాదు భిలాయ్ ఉక్కు కర్మాగారపు విద్యుత్ కేంద్రంలో ఆయన 4 1/2 సంవత్సరాలు పనిచేశాడు.

టిమోఫీవ్, తన కార్య నిర్వహణలో ఖచ్చితంగా వుంటాడు. ఆ నూనె శుద్ధి కర్మాగారంలో పనిచేసే భారత, సోవియట్ ఇంజనీర్లంతా ఆయన్ని ఎంతో గౌరవిస్తారు.

జూలై 15వ తేదీన రష్యన్ హాస్టల్‌లో భోజనాల సమయంలో నేను ఆయనను కలుసుకున్నాను తరువాత ఆయనతోపాటు జీప్‌కారులో ఆయన ఆఫీసుకు వెళ్లాను ఆ పథకాన్ని గురించి ఎంత ఎక్కువ తెలుసు కోడానికి వీలైన అంతా తెలుసుకోడానికే ఆయనతో వెళ్లాను

20 లక్షల టన్నుల నూనెను శుద్ధిచేసే శక్తిగల యంత్రాలను నిర్మించే పనిలో దాదాపు 80 శాతం పని పూర్తి అయిందని ఆయన అన్నారు శూన్య వాతావరణపు యూనిట్లు రెండింటిలోనూ ఒకటి సిద్ధం అయింది అది నేటిసాయంకాలం నుండే పని ప్రారంభిస్తుంది రెండోది నిర్మాణంలో వుంది కిరసనాయిలును తయారుచేసే యంత్రమూ కోకింగు యూనిట్ దాదాపు పూర్తి అయాయి అవి ఇంకో నెల రోజులలో పని ప్రారంభిస్తాయి" అని చెప్పారాయన

ఈ యూనిట్ లేగాక వాటి సహాయక యూనిట్లు అయిన నీటి పంపులూ విద్యుదుత్పత్తి కేంద్రమూ ఎయిర్ కంప్రెసర్లూ, శూలింగు టవర్లూ టాంకులూ లోడింగు రాక్‌లూ ఇది వరకే పూర్తి అయాయి

ఆ నూనెశుద్ధి కర్మాగారం 12 విభాగాలుగా చేయబడింది ఆ విభాగాలలో పని ఎలా కొనసాగుతోందో ఆయన ఆఫీసులో గోడమీద వున్న చార్టు సహాయంతో నాకు వివరించాడు

ఆ విభాగాలలోఒకదానిలో నాఫ్తా కటియా మా నె బావులనుండి వచ్చే నూనెను నిలవచేయడానికి కావలసిన పెద్దపెద్ద టాంకులు నిర్మింపబడ్డాయి ఈ టాంకుల నుంచి భూమిక్రింద వుండే గొట్టాలద్వారా ఆ నూనె, శూన్య వాతావరణపు యూనిట్‌కి గొంపోబడుతుంది అక్కడ అది శుద్ధి చేయబడుతుంది మడ్డినూనెను శుద్ధి చేయడానికి, పెట్రోలూ మేలురకం కిరసనాయిలూ, డీసెల్ ఆయిలూ, లూబ్రికేటింగు నూనెలూ గ్యాసు కోక్ మొదలైన వాటిని తయారు చేయడానికీ, పెక్కు భాగాలుగల యంత్రాలు కావాలి అవన్నీ వాటంతటవే పనిచేయాలి ఆ యంత్రాలను నెలకొల్పడానికీ, పనిచేయించడానికీ, వాటిని స్వంతంగా నడుపుకునేందుకుగాను భారతీయులకు తర్ఫీదు ఇవ్వడానికి పైపుణ్యంతో కూడిన విజ్ఞానం కావాలి బరౌనీ నూనెశుద్ధి కర్మాగారంలో సోవియట్ నిపుణులు ఆ విజ్ఞానాన్ని భారతీయులకు అందజేస్తున్నారు

ప్రస్తుతం అక్కడ, సోవియట్ యూనియన్ నుంచి వచ్చిన 45 మంది నిర్మాణపు ఇంజనీర్లూ, 75 మంది యంత్రాలు నడిపే ఇంజన్లూ పనిచేస్తున్నారు, కారంతా టిమోఫీవ్ పాయత్వం క్రిందనే పనిచేస్తున్నారు, "ఇప్పుడు అక్కడ వుండే ఇంజనీర్ల సంఖ్య తగ్గుతోంది క్రిందటేడు బరౌనీలో నిర్మాణపు పని మరింత ముమ్మరంగా వున్నప్పుడు ఎక్కువ మంది నిర్మాణపు ఇంజనీర్లు పనిచేశారు" అన్నారాయన

ఉత్పత్తి శక్తి

ఈ నూనె శుద్ధి కర్మాగారం మొదటి దశలో వివిధ యూనిట్లద్వారా లక్ష టన్నుల నూనెను ఉత్పత్తి చేయగల శక్తి కలిగి వుంటుంది. ఆ వివిధ యూనిట్లు నడుపుచేసే కరకారి నూనెలను సూచించి ఆయన యీ క్రింది సమాచారం తెలిపాడు:

శూన్య వాతావరణపు యూనిట్ ప్రారంభంలో పెట్రోలును, డైస్టిల్ డీసెల్ ఆయిల్‌ను, మేలిక డీసెల్ ఆయిల్‌ను, వాసిలం కిరసనాయిలును తయారు చేస్తుంది.

కోకింగు యూనిట్ కోకునూ, కొలుములకు కావలసిన నూనెను తయారుచేస్తుంది.కిరసనాయిలురకం పని ప్రారంభించిన తరువాత మేలురకం కిరసనాయిలు ఉత్పత్తి కూడా ప్రారంభమవుతుంది.

ఆ తరువాత, శూన్య వాతావరణపు యూనిట్, విమానాలకు కావలసిన పెట్రోలు, విమానాల కిరసనాయిలు, టర్బయిన్ కిరసనాయిలు, ద్రవరూపంలోవుండేగ్యాసుమొదలైన ఇతర పదార్థాలను కూడా ఉత్పత్తి చేస్తుంది.

20 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తిగల రెండవదశలో యీ నూనె శుద్ధి కర్మాగారం, ఇతర నూనెలు, మట్టి తైలాలను కూడా ఉత్పత్తిచేస్తుంది.

బహుళక్రమ నూనె శుద్ధి కర్మాగారం

పూర్తిఅయేసరికి యీ బరౌనీ నూనె శుద్ధి కర్మాగారం భారతదేశంలోనున్న వాటన్నిటికంటె పెద్దదీ, బహుళక్రమ నూనెశుద్ధి కర్మాగారమూ అవుతుంది అని టిమోఫీవ్ అన్నాడు.

బరౌనీతో పోల్చిచూస్తే కోయలివద్ద పరిస్థితులు ఎక్కువ అనుకూలంగా వున్నాయి.అందుచేతకోయలివద్దనిర్మించే నూనెశుద్ధి కర్మాగారం కూడా తక్కువ ఖర్చుతో అవుతుంది. ఉదాహరణకు, కోయలికి సోవియట్ సాంకేతిక సహాయం ఎక్కువ అవసరం లేదు. ఎందుచేతనంటే బరౌనీ నూనెశుద్ధి కర్మాగారంలో భారతీయ సాంకేతిక నిపుణులకు తర్ఫీదు ఇవ్వబడింది. వారు కోయలివద్ద చాలా పనులు స్వయంగా నిర్వహించగలరు. బరౌనీలో ఆ పనులన్నీ సోవియట్ నిపుణులే నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా టిమోఫీవ్ బరౌనీలో విద్యుదుత్పత్తి కేంద్ర నిర్మాణంలో తనతో కలసి పనిచేసిన సివిల్ ఇంజనీరును ఉదాహరణగా పేర్కొన్నాడు ఆయన ఇప్పుడు కోయలి ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. సోవియట్ నిపుణుల సహాయం అక్కర లేకుండా పనిచేస్తున్నారు అని చెప్పారు.

భారతీయ సాంకేతిక నిపుణులు తమ వారంతట వారే ఆయంత్రాలను నడపగల్గడానికి ఎక్కువకాలం పట్టకుండా అడిగినప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ సోవియట్ చీఫ్ ఇంజనీరు భారతీయులు చాలా సమర్థులనీ, పనియాలను చాలా త్వరగా గ్రహిస్తారనీ అన్నారు ఆయన అభిప్రాయంలో వివిధ యూనిట్‌ల స్వభావాన్నిబట్టి వాటిని భారతీయులు స్వయంగా నడపడానికి, 2 నుండి 8 నెలలు పట్టవచ్చు. ఇప్పటికే వారు గడించిన అనుభవాన్ని పురస్కరించుకొని భారతీయులు చాలా ముఖ్యమైన కర్తవ్యాలను నెరవేర్చుతున్నారు ఉదాహరణకు విద్యుదుత్పత్తి కేంద్రంలో 118మందిభారతీయ సాంకేతిక నిపుణులుంటే సోవియట్ నిపుణులు 14 మంటే వున్నారు

ఈ కర్మాగారపు విస్తరణ దశలో 35-40 మంది సోవియట్ నిర్మాణపు ఇంజనీర్లు పరిపోతారు. ప్రారంభదశలో 110 మంది నిర్మాణనిపుణులు పనిచేయవలసివచ్చింది ఇప్పుడు చాలా ముఖ్యమైన పనులను భారతీయ సాంకేతిక నిపుణులే చేసుకోగలరనే విషయాన్ని అది తెల్పుతుంది అన్నాడు టిమోఫీవ్ నిజానికి నిర్మాణస్థలంలో పనిచేసిన చాలా మంది భారతీయ ఇంజనీర్లు ఇప్పుడు యంత్రాలను పని చేయించే స్థలానికి తరలించబడ్డారు ఇతరులసహాయం అవసరంలేకుండా నూనె శుద్ధి కర్మాగారాలను నడపగల సాంకేతిక నిపుణులు భారతదేశానికి ఇప్పుడున్నారనే విషయాన్నికూడాఅదితెల్పుతుంది. భారతీయులు తమ నూనె శుద్ధి కర్మాగారాన్ని తామే స్వయంగా నిర్వహించుకునేరోజు ఎంతోదూరంలో లేదు అని టిమోఫీవ్ తమ ఆశాభావాన్ని వెల్లడించారు

వ్యభిచారగృహం నడిపిన నేరంపై ఇద్దరికి జరిమానా

(ఆంధ్రభూమిప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1

సికిందరాబాద్ క్లాక్‌టవర్ సమీపంలో ఉన్న న్యూగార్డెన్ లాడ్జిలో నెం. 9, 10, నంబరు రూములలో వ్యభిచారగృహాన్ని నడిపినందుకు మైసూర్ రాష్ట్రానికిచెందిన శంకర్ నారాయణ్‌కు, గుంటూరు జిల్లాకుచెందిన కుమారి జయశ్రీ నివసిస్తున్న సీతారామమ్మకు వెయ్యిరూపాయిల చొప్పున జరిమానా విధిస్తూ బదవసిటీ మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. కుమారి జయశ్రీని విడుదల చేశారు.

ముద్దాయిలు జరిమానాను చెల్లించారు. ఈనెల 15వ తేదీన సమాచారం అందగా అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గార్డెన్ హోటల్‌పై దాడిచేసి ఈ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

టెలిఫోన్ సౌకర్యాలవిస్తరణలో లక్ష్యాలకు మించి కృషి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 1

దేశంలో క్రొత్త టెలిఫోన్లనూ టెలిఫోను ఎక్స్‌ఛేంజీలనూ యేర్పాటు చేయటం ట్రంకు సర్క్యూట్లను సమకూర్చటం వీటితోసహా కొన్ని రంగాలలో తంతి, తపాలాశాఖ తన పంచవర్ష ప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యాలను అధిగమించగలుగుతుంది

తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ఈ శాఖ క్రొత్తగా మూడులక్షలు టెలిఫోను సంబంధాలను యేర్పాటు చేయవలసివుంది ఈ నాడు ఏప్రిల్ నెలవరకు ఈ శాఖ 2 07,000 పైగా టెలిఫోను సంబంధాలను క్రొత్తగా యేర్పరచింది 1500 టెలిఫోను ఎక్స్ఛేంజీలను క్రొత్తగా యేర్పరచాలని లక్ష్యంగా పెట్టుకోగా ఈ కాలంలో ఈ శాఖ 785 టెలిఫోను ఎక్స్ఛేంజీలను అమర్చింది

ఈ పనులకు కావలసిన స్టోర్సునూ పరికరాలనూ అంతర్జాతీయ అభివృద్ధి సంఘం సమకూర్చిన సుమారు రూ 20 కోట్లు (42 మిలియన్ డాలర్లు) అప్పునుంచి దిగుమతి చేసు

వాణిజ్య భూమి

కర్ర గుజ్జు మిల్లు నిర్మాణానికి 68 లక్షల డాలర్ల ఋణం

వాషింగ్టన్, సెప్టెంబరు 1

పోర్ట్ సన్‌గాడ్ వద్ద ఒక పెద్దరు కర్ర గుజ్జు మిల్లును స్థాపించడంలో అమెరికన్ సామగ్రి, సాంకేతిక సహాయాల అవసరాలకు పూనాలోని సెంట్రల్ పల్ప్ మిల్స్- లిమిటెడ్ కంపెనీకి అమెరికన్ ఎగుమతి-దిగుమతుల బ్యాంకు 68 లక్షల 25 వేల డాలర్ల మేరకు రుణాన్ని మంజూరు చేసింది.

ప్రారంభ దశలో ఈ మిల్లు ఉత్పత్తి సాలీనా 24 వేల 8 వందల టన్నులు కాగా, ఏడు సంవత్సరాలలోగా 33 వేలకు పెరగగలదు.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, సెప్టెంబర్ 1

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి పెక్కు కంపెనీల షేరు ధరలు హెచ్చుస్థాయిలో ప్రారంభమైనాయి. సీమసల్ రేయాన్స్ షేరులకు బాగా గిరాకీ లభించింది. రేపటిరోజు సెటిల్‌మెంట్ రోజు కాగా షేరులు భారీ ఎత్తున సాగి ధరలు ఇంచుమించు పరిమితమైన పరిధిలో హెచ్చుతగ్గులుచూపి ముగింపు ధరలు కాపీగా ఉన్నాయి. స్టాండర్డ్ సెంచరీమిల్స్ షేరులధరలు మరింత పెరుగుదల చూపాయి.

ముగింపు ధరలు (సెప్టెంబరు 1)

స్టీల్స్:- టాటా ఆర్డినరీ 162-25, ఇండియన్ ఐరన్ 27-75.

టెక్ స్టైల్స్:- బొంబాయి డైయింగు 61-20, సెంట్రల్ ఇండియా 104-75 సెంచరీ 688-50, ఇండియా యునైటెడ్ ఆర్డినరీ 19-60, ఇండియా యునైటెడ్ డివర్డ్ 2-42, కోహినూర్ 885-00, స్టాండర్డ్ 678-00, స్వదేశీ 266-00.

మిశ్రమ జాబితా:- అసోసి యెటెడ్ సిమెంట్ కంపెనీ 165-00. బేలాపూర్ సుగర్ 2.0-00, బొంబాయి బర్మా పొతది 57-60, బొంబాయి పెట్రోల్ 3-38, ఇండియా కాపర్ 3-66, నేషనల్ రేయాన్స్ 878-00, హింద్ మోటార్స్ 19-12, ప్రీమియర్ ఆటో 107-50, ప్రీమియర్ షేడ్ స్ట్రక్చర్ 193-50, సిండియా స్టీమ్ 16-12, టాటా కెమికల్ 19-56, టాటాలోకో మోటివ్స్ 317-50 వోల్టాస్ 270-50, ముకుంద్ ఐరన్ 19-44, భటాన్స్ 187-50, టాటా మిల్స్ 57-00, ఒరిస్సా సిమెంట్స్ 12-04, శివరాజ్‌పూర్ 16-24 టాటా అయిల్స్ 64-50, బాల్ చంద్ నగర్ 159-00, విమ్‌కో 245-00.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

బొంబాయి, సెప్టెంబరు, 1

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా నేడు జారీచేసిన యూనిట్ విడుదల రేటు 10-40 వద్ద మార్పులేకుండా ఉంది. ఈ రేటు రేపటిరోజున (2-9-64) అమలులో ఉంటుంది.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, సెప్టెంబరు 1

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం కాపీగానూ, స్వల్పంగానూ జరిగి పెరుగుదల కొన్ని ప్రముఖ కంపెనీల షేరులలో పరిమితమైంది.

టెక్ స్టైల్స్‌లో మధుర మిల్స్ షేరుల ధర 5 పైసలు పెరగగా సౌత్ ఇండియా విస్కోజ్ షేరులలో స్వల్ప ధరల స్థాయిలోనే బేరాలు జరిగాయి.

దక్కన్ సుగర్స్ షేరుల ధర 5 పైసలు తగ్గింది.

మిశ్రమజాబితాలో అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 10 పైసలు, మెట్టూరు కెమికల్స్ 5 పైసలు పెరిగాయి.

ముగింపు ధరలు (సెప్టెంబర్ 1)

దక్కన్ సుగర్:- 12-40, బ్లూమౌంటయిన్స్ 2-30, కొచ్చిన్ మలబార్స్ 6-51, కన్నాలిడేటెడ్ కాఫీ 28-42, కాక్ టర్ లానీవ్యాలీ 3-20, పెరియకర మలై 3-45, లక్ష్మి 181-00, మదురై 84-75, సౌత్ ఇండియా విస్కోజ్ 118-50, తిరువాన్కూర్ రేయాన్స్ 20-50 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 22-75, ఆలోక్ టెక్స్‌టైల్స్ 6-80, వాల్చందనగర్ సిమెంట్స్ 12-55, ఇండియా సిమెంట్ 5-52, మెట్టూర్ కెమికల్స్ 14-85.

నగదుజాబితా సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వరుణాలు 4 1/2 శాతం (1985) 99-85, 4 1/2 శాతం (1986) 99-90, మద్రాస్ ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం (1970) 98-72, (1972) 97-75, 4 1/2 శాతం (1974) 99-45.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంక్ 157-00, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ 147-00, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 20-50.

సుగర్స్:- ఆంధ్రా 13-55, కావేరి 99-75, ఇ. ఐ. డి 85-75, కె. సి. పి. 24-00, మైసూర్ 28-39.

రబ్బర్స్:- కైలాసీ 6-40, మలంకరా 16-25, రాజగిరి 22-10, వైకుండమ్ 35-50.

టీ:- హైరేంజ్ బాయా 12-65, హైల్యాండ్ 14-75, నాన్‌సుచ్ 21-87, పార్టర్ సైడ్ 25-25, పీర్ మేడ్ 20-62, యునైటెడ్ నీలగిరి 28-10.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 16-75, రాజేంద్ర 12-35.

పత్తి మిల్లులు:- బెంగుళూరు ఉలెన్స్ 270-00, కోయంబత్తూర్ కాటన్ 151-00, కోయంబత్తూర్ వీవింగ్ 246-50, ధనలక్ష్మి 183-50, మెట్టూర్ 277-50, ప్రీమియర్ 264-00, రాజలక్ష్మి 87-00, వసంత 234-00, వెంకటేశ్ 142-00.

సిమెంట్స్:- ఒరిస్సా 11-85.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 5-00, తిరువాన్కూర్ కెమికల్స్ 19-20.

ట్రాన్స్‌పోర్ట్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-15, ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్స్ 185-00.

తదితర కంపెనీలు:- బిన్నీ 269-00, కార్బొరండమ్ 177-00, మద్రాస్ రబ్బర్ 10-25, ప్యారీస్ కన్ఫెక్షనరీ 297-00, రాలీస్ ఇండియా 123-50, టెక్స్‌టూల్స్ 152-50, యునైటెడ్ బ్రెవరీస్ 33-00, వెస్టన్ ఇండియా టైర్స్ 217-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 1

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్ వ్యాపారంలో బెంగాల్ దేశీప్రత్తిపై ఎగుమతి సుంకాల రద్దు ప్రభావం లేకపోగా వ్యాపార ధోరణి మందకొడిగాఉంది. 1964-65 సంవత్సరపు క్రొత్తవంటలు బాలా ఆశాజనకంగా ఉన్నట్లు ఒక స్థానిక పత్రికలో వార్త వెలువడడంతో కొంతవరకు అమ్మకాలు బాగా జరిగాయి. మొత్తంమీద 15 వేల బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ. సి. సి. మొగలాయి జిల్లా (మార్చి) ప్రారంభం 733-00 ముగింపు 729-00,

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, సెప్టెంబర్ 1

ఈ వారంలో రెండవరోజు నేడు కూడా హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఏమీ జరగలేదు. ఏ కంపెనీ షేరులలోనూ ఆపరేటర్లు ఆసక్తిచూపకపోవడంతో నేటిముగింపు ధరల క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు (సెప్టెంబరు 1)

ఆర్డినరీ షేరులు: ఆజమ్‌జాహి 47-00, డి.టి.ఆర్. 78-00, సిర్ సిల్క్ 8-70, యం.యస్.కె 1-50, ఉస్మాన్‌షాహి 45-00, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగు 50-00, సిర్పూర్ పేపర్ 12-87, కెమికల్ ఫార్మ్యులా టిల్ 28-00, కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00, బయోకెమికల్ 3-61, రోలర్ ఫ్లోర్ 5-19, ఆస్బెస్టాస్ 22-00, పాటరీస్ 12-00, పణ్యం సిమెంట్స్ 100-00, కోస్ట్ స్టాక్ 36-00, మోడెస్ ఇండియా 5-00, డెటాసేటర్స్ 109-50, తుంగభద్ర 9-50, అల్విన్ మెటల్స్ 12-12, వజీర్ సుల్తాన్ 34-00, నిజామ్ సుగర్ 50-00.

ప్రిఫరెన్స్ షేరులు :-

నిజామ్ సుగర్ 5 శాతం 19-75, నిజామ్ సుగర్ 4 శాతం 16-00, సిర్పూర్ పేపర్ 6 శాతం 95-00, సిర్ సిల్క్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 92-00, పణ్యం సిమెంట్స్ 9-3 శాతం 100-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగు 9.3 శాతం 50-00, సూర్యలక్ష్మి 9-5 శాతం 10-00, ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 220-00, ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 224-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు :-

ఆంధ్ర పరిషేధ రుణాలు 4 1/2 శాతం (1974) 98-50, 4 1/4 శాతం (1970) 97-00, 4 శాతం (1968) 97-00, (1971) 95-00, హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00, విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, సెప్టెంబర్

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం నిశ్చలంగా సాగి ధోరణి మిశ్రమంగా ఉంది. ఆముదాలలో సెప్టెంబరు డెలివరీ (గత కొద్ది వారాల అనంతరం) పీలింగుధర అందుకుంది. సరఫరా కొరతగాఉండగా వేరుసెనగ నూనె పెరుగుదల చూపింది. మొత్తంమీద ఆముదాలలో 5 పేలవ్యాపారం జరిగింది.

ఆముదాలు (మార్చి) ప్రారంభం 176-12, ముగింపు 175-87, (సెప్టెంబరు) 188-00.

వేరుసెనగ రెడీ 63-75, వేరుసెనగ నూనె 27-30.

అవిసెలు (సెప్టెంబరు) ముగింపు 44-87, (మార్చి) ముగింపు 38-81.

ప్రత్తి గింజలు (జనవరి) 97-00.

హైదరాబాద్ సెప్టెంబర్ 1

రెడీ ధరలు :-

ఆముదాలు 63-00; ఆముదం 17-00; వేరుసెనగ 116-00; వేరుసెనగనూనె 27-25; వేరుసెనగ కేకు 31-50.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, సెప్టెంబరు 1

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో కొన్ని ప్రముఖ కంపెనీల షాటాలధరలు పెరుగుదల చూపాయి. మరికొన్ని షాటాల ధరలు కొంచెం తగ్గుదల చూపగా మొత్తంమీద ముగింపు షేరుల ధరలు మిశ్రమంగా ఉన్నాయి.

ముగింపు ధరలు (సెప్టెంబరు 1)

క్లియర్డ్ సెక్యూరిటీలు:- బిర్లా 36-50, దన్‌లప్ 33-75, ఇండియన్ అల్యూమినియం 32-75, గెస్టుకీన్ 24-62 హింద్ మోటార్స్ 18-22, ఇండియన్ కాపర్ 3-54; ఇండియన్ ఐరన్ 26-46; జైపూర్ ఉద్యోగ 11-44; జె. కె. కాటన్ 11-62, కెశోరామ్ ఇండస్ట్రీస్ 27-75; ఒరియంట్ పేపర్ 34-50, ఒరిస్సా సిమెంట్ 12-00; రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 11-37; శ్రీ గోపాల్ 25-69; టెక్ స్టైల్ మెషీనరీ 27-00.

నాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:- 3 శాతం (1966-68) 63-50, 3 శాతం (1966-68) 98-55

బ్యాంకులు:- బరోడా బ్యాంకు 95-00; యునైటెడ్ కమర్షియల్ 72-25.

కాటన్స్:- భారత్ కామర్స్ 21-00

కాటన్స్:- భారత్ కామర్స్ 21-00; కాన్పూర్ 6-62 ఎల్జిన్ 20-50 జగత్‌జిత్ 15-25; జయశ్రీ 23-69; న్యూ విక్టోరియా 1-25

జూట్స్:- బెంగాల్ 268-00; సెంట్రల్ ఇండియా 9-41; ఈస్ట్ ఇండియా 28-25; వెస్టర్న్ బెంగాల్ 9-31.

జనపనార - అగర్ పరా 9-25; చితవలస 8-06, డల్హౌసీ 124-00; గ్యాంజెస్ 14-62; ఇండియా 15-44; లాన్స్‌డౌన్ 108-00; మేగ్నా 12-87 న్యూ సెంట్రల్ 11-19

ఇంజనీరింగ్స్:- భారతీయ ఎలెక్ట్రిక్ స్టీల్ 14-94; బ్రిటానియా 9-12; బిహారీ మెటల్ 12-56; కలకత్తా స్టీల్ 13-87; జెస్సప్ 21-31; జె. కె. స్టీల్ 17-06, కుమార్ ధూలి 5-75; మార్షల్ 3-06; నేషనల్ ఐరన్ 6-19; స్టీల్ అండ్ అలైడ్ ప్రోడక్ట్స్ 121-00; వెల్‌మన్ ఇన్ కాండిసెంట్ 12-00.

మిశ్రమ జాబితా:- మెటల్ బాక్సు రేషన్ 6-56; బెంగాల్ పాటరీస్ 4-00; చాల్మియా 12-50; సోప్ వ్యాలీ 4-06 ఆల్కాలీ 29-25; కెమికల్స్ అండ్ పైరిస్ 15-00; కలకత్తా ఎలెక్ట్రిక్ 15-12; బనారస్ 13-25; న్యూ సిమియాటిక్ ఇన్సూరెన్స్ 7-69; రుబీ జెనరల్ 11-62; అల్యూమినియమ్ కార్పొరేషన్ 13-50; ఆంగెలో బ్రదర్స్ 25-19; ఏసియాటిక్ ఆక్సిజన్ 9-87; అసోసియేటెడ్ బ్యాటరీ 24-50; అసోసియేటెడ్ హోటల్స్ 9-56; బాల్మర్ లారీ 238-00; భారత్ నిధి 5-50; బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 10-62; బ్రిటిష్ పెయింట్స్ 22-62; ఈస్ట్ ఆంగ్లియా 7-06; ఈస్టర్న్ ఇన్వెస్ట్ మెంట్స్ 102-00; ఎలెక్ట్రిక్ కోక్ స్ట్రక్షన్ 13-87; ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్స్ 14-69 ఫోర్ట్ గ్లోస్టర్ 262-00; గ్యాంజెస్ రోప్ 258-00; గిల్లాండర్స్ 14-87; హింద్ అల్యూమినియమ్ 18-50; హింద్ గ్యాస్ 18-50; ఇంపీరియల్ టొబాకో 8-75; హింద్ లైట్ ఫోర్డ్ 15-12; ఇండియా కార్పస్ 13-50; జైపూర్ ఇన్వెస్ట్ మెంట్స్ 102-00; జయశ్రీ ఇండస్ట్రీస్ 14-69; జె. కె. సింథెటిక్స్ 13-00; మార్టిన్ బర్న్ 27-06; మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ 9-00; ఫిలిప్స్ కార్బన్ 13-81; ఫిలిప్స్ ఇండియా 27-75 రాలీస్ ఇండియా 125-00; సాహా కెమ్ 14-87; శ్రీగంగా కోల్డ్ స్టోరేజ్ 10-25; సిర్ సిల్క్ 7-25; యూనివర్సల్ కేబుల్ 11-06; యూనివర్సల్ ఎలెక్ట్రిక్ 7-75; ఉషా మార్టిన్ 14-94 వాల్‌ఫోర్డ్ 2-97; బెంగాల్ పేపర్ 26-81; సిర్పూర్ 12-50; స్ట్రాప్రోడక్ట్స్ 9-50; టిటాఘర్ పేపర్ 12-87; ఇండియా స్టీమ్ షిప్ 6-50; పోర్ట్ 17-62.

టీ:- బనార్‌హాట్ 173-00 బిక్ నాథ్ 14-37; దిమాకుషి 23-12; హుల్లిజాన్ 11-44. తెలియపరా 181-00; టీస్టా వ్యాలీ 12-81.

ప్రిఫరెన్స్ షేరులు:-

ఒరిస్సా కాటన్ 67-00; కలకత్తా జనపనార 68-00; హుగ్లీ జనపనార 13-50; కలకత్తా ఎలెక్ట్రిక్ 8-35; టెక్ స్టైల్ మెషినరీ (ద్వితీయ) 62-00; మార్టిన్ బర్న్ 89-00.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త
ఫోన్ : 41255

100 కిలోల గ్రాముల తూకం

మంగళవారం 1-9-1964

తెల్ల జొన్నలు	70-00	78-00
రబీ జొన్నలు		
పచ్చ జొన్నలు	62-00	63-00
పసుపు	128-00	130-00
పెద్ద కందులు	90-00	95-00
ఎర్ర కందులు	85-00	92-00
పెసలు	78-00	71-00
శనగలు	71-00	72-00
మినుములు	58-00	62-00
నువ్వులు	170-00	190-00
యిలాతిపలుకు	106-00	115-00
పెద్దయిలాతి	135-00	138-00
ఆముదాలు	79-00	81-00
పత్తిగింజలు	41-00	46-50
నూనె	27-50	
పెద్ద కందిపప్పు	125-00	130-00
చిన్న కందిపప్పు	117-00	122-00
మినప పప్పు	78-00	80-00
పెసర పప్పు	110-00	112-00
పెసర పప్పు	95-00	100
పిరిపెసర పప్పు	115-00	---
లంక పప్పు	---	---
ధనియాలు	210-00	220-00
ఉలవలు	44-00	45-00
బెల్లం	70-00	90-00
మిర్చి	140-00	171-00
చింతపండు	80-00	103-00
ఉల్లిగడ్డ	22-00	26-00
బి॥ గోధుమలు	110-00	125-00
ఎ॥ గోధుమలు	92-00	96-00

బొంబాయి మార్కెట్

మంగళవారం 1-9-1964

పెండి రెడి	256-50
పుదీన	89-00
పాదరసం	2550
కర్పూరం	34-00
లవంగాలు	300-00
రాగితుక్కు	660
సీసం	295
జస్తా	334
కొబ్బరి నూనె	28-00
మిరియాలు	189-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దది	63-75
నిజాం	64-75
కోరమాండల్ రెడి	66-75
అవిసె పెద్దవి	48-00
చిన్నవి	47-00
వేరుసెనగనూనె	27-30
అవిసెనూనె	20-20
ఆముదం	19-10
ఆముదం (రెండవ)	17-40

వైద్యులరమణారావుపై పరువు నష్టం కేసు ఉపసంహరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (ఎ. ఎన్. ఎస్.)

ఇంగ్లీషు వారపత్రిక "ఆంధ్ర హెరాల్డ్" సంపాదకుడు శ్రీ వి. రమణారావు తన పత్రికలో పరువు నష్టం కలిగించే వ్యాసం ప్రకటించినందుకు నిజాం ఆర్థికసలహాదారు ఖాన్ బహదూర్ సి. ఐ. తారాపూర్‌వాలా పరువునష్టం దావావేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈ కేసులో ఫిర్యాదీ ఖాన్ బహదూర్ తారాపూర్‌వాలా తన అభియోగాన్ని ఉపసంహరించుకొన్నందువల్ల నిన్నటి రోజున అరవ నగరమేజిస్ట్రేటు శ్రీ ఐ. రామనారాయణ్ రెడ్డి శ్రీ వైద్యుల రమణారావుపైన కేసును తొలగిస్తూ ఉత్తరువును జారీ చేశారు.

ఇతర ఆధారములవల్ల లభించినవిషయాలను తన పత్రికలో ప్రకటించినట్టు శ్రీ రమణారావు న్యాయస్థానంలో చెప్పారని తెలుస్తూంది. తనకు లభించిన సమాచారం సరియైనదికాదు' ఇప్పుడు తెలిసింది. అందువల్ల ఆయన పైవిషయాలు ప్రకటించినందుకు విచారం వెలిబుచ్చారు.

నిందితుడు విచారం వెలిబుచ్చినందువల్ల అతనికి శిక్ష విధించాలని తాను కోరటంలేదని ఖాన్ బహదూర్ తారాపూర్‌వాలా కోర్టులో నివేదిస్తూ, ఈ కేసును ఉపసంహరించుకోవటానికి తనకు ఎటి అభ్యంతరంలేదని చెప్పారు.

ఆదికోత్పత్తిసాధనలో పరిశోధనలప్రాధాన్యం

సమన్వయపూరిత విధానమే తక్షణావసరమని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

కూనూర్, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధనకు, పత్తి, పొగాకు మొదలైన ఇతర పంటలతోసహా తోటలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన పరిశోధనలకు సమన్వయపూరిత విధానం నేడు తక్షణావశ్యకమని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

భూసంస్కరణలకు సంబంధించిన శాసనాల ఫలితంగా కొంత అనిశ్చిత పరిస్థితి ఏర్పడిన మాట వాస్తవమేనని అంగీకరిస్తూ, అధికోత్పత్తి సాధనకు ఈ అనిశ్చిత పరిస్థితిని తొలగించడం అత్యావశ్యకమని కేంద్ర మంత్రి అన్నారు. సౌత్ ఇండియా యునైటెడ్ ప్లాంటర్స్ అసోసియేషన్ 71వ వార్షిక సమావేశం ప్రారంభోపన్యాసంలో శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా చెప్పారు.

అనిశ్చిత పరిస్థితి తొలగి, సుస్థిరత నెలకొనేవరకూ, దేశంలోని 6కోట్ల మంది రైతులకు తాము సాగుచేస్తున్న భూములపై ఏదోకొంతహక్కు ఏర్పడడం అవసరమన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఇండియావంటి వర్తమాన దేశంలో కార్మికుల వేతనాలు ఎక్కువగా ఉండడం సహజమేననీ అయితే కార్మికుల సామర్థ్యం వారి వేతనాలకు అనుగుణమైన స్థాయిలో లేదని కేంద్రమంత్రి విచారం ప్రకటించారు.

పన్నులకు సంబంధించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నుల ఫలితంగా ఒకవిధమైన అయోమయం ఉన్న విషయంనిజమేనని ఆయన అంగీకరించారు. ఈ విషయంలో ఒకేవిధమైన పన్నుల సరళిని రూపొందించడానికి రాష్ట్రాల ఆర్థికశాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

వరసామరస్యానికి వార్తా పత్రికల కృషి

ఢిల్లీ గాంధీ ఉద్యోధ

పాంబన్, సెప్టెంబర్ 1 (పి.టి ఐ.)

వివిధ వర్గాల మధ్యా స్నేహ సంబంధాలను, అవగాహనను పెంపొందించి, వారిని సరియైన మార్గంలో నడిపించడంలో వార్తా పత్రికలు నిర్వహించవలసిన ప్రముఖ పాత్రను గూర్చి కేంద్ర సమాచార, ప్రసారశాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ వివరించారు.

స్థానిక మరారీ వార్తా పత్రిక "రాష్ట్ర మాత" తొలివార్షికోత్సవ సందర్భంలో పంపిన ఒకసందేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ, వివిధ వర్గాల మధ్యా సామరస్యానికి వార్తా పత్రికలు కృషి చేయాలని ఉద్బోధించారు.

వీణవంకలో బాలికల పాఠశాల

వీణవంక, సెప్టెంబర్ 1

కరీనగరము జిల్లాలో ఆదర్శ గ్రామమైన వీణవంకలో "ఫాస్" మొదలగు సర్వ సౌకర్యాలనన్నిటికీ బాలికల పాఠశాల లేకపోవుటవల్ల బాలికల విద్య వెనుకబడినందున ప్రత్యేక బాలికా పాఠశాల చాల అవసరమని భావించి ఈ గ్రామ పెద్ద శ్రీ పాడిముదాకర్ రెడ్డి దేశముఖ్ విశేష కృషి జరిపి పాఠకులు ప్రారంభానికి ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలా ప్రారంభోత్సవం రేపు (బుధవారము) జరుగుతుంది.

అనంతపురంలో రాష్ట్రహోం మంత్రికి పౌర సన్మానం

అనంతపురం, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

రాష్ట్ర హోంమంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ గత నెల 30వ ఇక్కడికిరాగా ఆయనకు స్థానిక పురప్రముఖుల సంఘం పౌర సన్మానంచేసింది.

గత నెల 30 న స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన సభలో పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ పి. సి. నరసింహులుచెట్టి కౌన్సిల్ తరపున రాష్ట్ర మంత్రికి పౌరసన్మానపత్రం సమర్పించారు. రాష్ట్ర హోం మంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ మున్సిపల్ కౌన్సిల్ సమర్పించిన సన్మానపత్రానికి జవాబు చెబుతూ (రాష్ట్రంలో) ఆహార సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం శ్రద్ధ చూపుచున్నదన్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వకృషికి తోడ్పడవలసిందని ఆయన అధికార అనధికార వర్గాలకు విజ్ఞప్తి చేసారు.

మెట్టవరికి పచ్చి ఆకు ఎరువు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

మెట్ట భూములలో సాగుచేయు వరి పైరుకు పచ్చి ఆకు ఎరువు వేసినపుడు దిగుబడి పెరుగుతుంది. ఈ విషయాన్ని కేరళరాష్ట్రంలోని మన్ను త్రియందున్న వరి పరిశోధనా కేంద్రంవారు కనుగొన్నారు. ఈ కేంద్రంవారు డెంచా (జీలుగ), సెస్బేనియా (సీమజీలుగ) మొక్కలను పచ్చి ఆకు ఎరువులుగా వేసి పరిశీలించారు. ఆ రెంటిలోనూ సెస్బేనియా మేలయినదని సెస్బేనియా పచ్చి ఆకు ఎరువుగా వేసినపుడు- అది వేయనప్పటికన్న వరి దిగుబడి 52.6 శాతం హెచ్చిందనీ వారు తెలుసుకున్నారు.

మొదట, మే మాసంలో ఒక హెక్టారు కు (2.5 ఎకరాలకు) 12 కిలోగ్రాములచొప్పున సెస్బేనియా విత్తనాలను వరి మడులగట్ల వెంబడి చల్లారు. అదే సమయంలో "పటిబి-32" రకం వరి విత్తనాలను హెక్టారు కు 90 కిలోగ్రాముల చొప్పున నాగటి చాలులో విత్తినారు. 40 రోజుల తర్వాత సెస్బేనియా మొక్కలను పీకి వాటిని నీరు నిలువ కట్టిన మళ్ళల్లో తొక్కిండారు. ఈ మొక్కలు త్వరగా కుళ్ళి నేలలో కలిసి పోవడానికి వీలుగా హెక్టారు కు 100 పౌనుల అమ్మోనియం సల్ఫేటు చొప్పున చల్లారు.

సెప్టెంబర్ నెలలో వంట కోతకు వచ్చినపుడు హెక్టారు కు 1800 కిలోగ్రాముల చొప్పున వరి ధాన్యం దిగుబడి అయింది. ఇందుమూలంగా హెక్టారు కు 98/- రూపాయల అధిక నికర లాభం వచ్చింది.

కాంగో విప్లవకారుల కొత్త ప్రభుత్వం ఏర్పాటు

లియోపాల్డ్‌విల్, సెప్టెంబర్ 1 (ఎ.ఎఫ్.పి.)

ఫ్రాంశాసావితి నాయకత్వాన స్టాన్లివిల్‌లో నూతన విప్లవ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్టు స్టాన్లివిల్ రేడియో నేడు ప్రకటించింది.

జనరల్ ఒలెంగా నాయకత్వాన స్టాన్లివిల్‌లో లోగడ ఏర్పడిన విప్లవ ప్రభుత్వం కొద్దిరోజులక్రితం కూలిపోయింది.

అమెరికా పెట్టుబడి, సామ్రాజ్యవాదాల నుండి కాంగోలోని ఈతూర్పు రాష్ట్ర ప్రజలు విముక్తిచెందాలని ఫ్రాంశాసావితి ఈ సందర్భంలో రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

ఒక వారంరోజులలోపరిస్థితిని అదుపులోకి తేగలమనీ, స్టాన్లివిల్‌లో ఉన్న విదేశస్థులు ఈ మార్పు గమనించగలరనీ ఆయన అన్నారు.

లోగడ ప్రభుత్వం క్రూరకృత్యాలకు పాల్పడినదనీ, కాంగో సైనికాధికారులలో పొత్తుకుదుర్చుకున్నదనీ, అందువల్లనే ఆ ప్రభుత్వాన్ని కూలివేస్తామని ఆయన అన్నారు.

కర్ర పెండలంలో రెండు క్రొత్తరకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

"మలవెల్ల", "ఆనైకొంబన్" అన్న రెండు క్రొత్త కర్ర పెండలం రకాలను కోయంబత్తూరులో సృష్టించారు. ఈ రెండూకూడా ఎక్కువదిగుబడినిస్తాయి; వండితే చాలా రుచిగా ఉంటాయి.

మలవెల్ల రకం దుంపలు మురుగు గోధుమ రంగులో వుంటాయి. వాటి చెక్కు భాగం లేత ఎరుపుగా వుంటుంది. ఆనైకొంబన్ దుంపలు తెల్లగా, లేత ఎరుపు మచ్చులుకలిగి వుంటాయి.

మలవెల్ల, ఆనైకొంబన్ మధ్య భాగంలో ఎసిమిది, తొమ్మిదంగుళాల ముక్కనుంచి నాటితే మంచిఫలితం లభిస్తుంది. నాటడానికి కాండముల కొనలు వాడరాదు, మధ్యభాగమే వాడాలి. ఈ పెండలం రకాలను పైరు చేయదలచుకున్న నేల నిస్సారమయినదయినా, తక్కువసారం కలదయినా ఆనేలకు అమ్మోనియం సల్ఫేటు ఎరువును ఎకరాకు 250 పౌనుల చొప్పున వేసిన పెండలం రకాలు బాగా పెరుగుతాయి.

దేశవాళీ కర్ర పెండలం ఎకరాకు 8000 పౌనుల దుంపల్ని ఇస్తుంది. కాని ఒక ఎకరాకు మలవెల్ల రకం 25000 పౌనుల దుంపలను, ఆనైకొంబన్ 14000 పౌనుల దుంపలనూ ఇస్తాయి.

రు. 1,000- ఆర్జించండి

మీ తీరిక సమయాలలో రు. 1000/- ఆర్జించండి. ఉచిత వివరాలకు అడగండి

Mussoorie Hosiery
LUDHIANA-81

ఇండియన్ డెటోనేటర్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ కార్యాలయం. "దేవ కృప". 1-2-593/1
రోమలగూడ, హైదరాబాద్.

సభ్యులందరికీ

1964 ఆగస్టు 21 వ తేదీన జరిగిన కంపెనీ డైరెక్టర్ల బోర్డుసమావేశంలో, 1964 సెప్టెంబరు 17 వ తేదీ నాడు సభ్యుల రిజిష్టర్లలో పేర్లున్న వాటాదారులందరికీ రెండు వాటాలకు సమానమైన ఒక తక్కువటి వాటాను ఇవ్వటానికి తీర్మానించారు.

ఇందుకుగాను రికార్డులను తీసుకోడానికి 1964 సెప్టెంబరు 15 నుంచి 17 వరకు (రెండు రోజులు కలుపుకుని) కంపెనీ ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు మూసి వుంటాయి.

ఈ ఆఫరు ఉత్తరాలు, ఇతర ఫారములు సభ్యులందరికీ 1964 సెప్టెంబరు 17వ తేదీన పోస్టు చేయబడును.

ఫర్ ఇండియన్ డెటోనేటర్స్ లిమిటెడ్

(సం) ఎమ్. ఎన్. ధంధారె
సెక్రటరీ-చీఫ్ ఎక్కౌంటెంట్.

1964 ఆగస్టు 31

నోటీసు

పేరుకు చివర "లిమిటెడ్" అని చేర్చకుండా సభ్యుల బాధ్యతలను పరిమితం చేస్తూ దిగువ తెలిపిన పేర్లతో కంపెనీలను నెలకొల్పుతోడానికి అనుమతి నివ్వవలసినదిగా కోరుతూ 1956 కం

చాంబ్ ప్రాంతంలో పాక్ సేనల కాల్పులు కొనసాగింపు

జమ్ము, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

చాంబ్ రంగంలో పాలాల్లో పని చేసుకుంటున్న గ్రామస్తులపైన, భారత స్థావరాలపైన గత నెల 30, 31 తేదీలలో పాకిస్తాన్ సేనలు అకారణంగానే కాల్పులు కొనసాగించినట్టు నేడు ఇక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

చాంబ్‌కు వాయవ్య దిశనగల పీర్ జామ్ ప్రాంతంలోని ఆరు స్థావరాల నుండి ఆటోమేటిక్ ఆయుధాలతో పాకిస్తానీ సైనికులు కాల్పులు జరిపారని ఇక్కడకు లభించిన వివరాలద్వారా తెలుస్తున్నది.

భారత సైనికులు ఎదురుకాల్పులు జరపలేదు.

చాంబ్‌కు వాయవ్యానగల జాకాస్ బురేజల్ దల్లా సమీపానగల భారత స్థావరాలపై కూడా గత నెల 30వ తేదీన పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపారు

యుద్ధవిరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించినట్టు ఐక్యరాజ్యసమితి పరిశీలకులు ఫిర్యాదు చేయడం జరిగింది

మెంధార్‌కు పశ్చిమాన మూడు మైళ్ళ దూరంలో సుమారు 12 మంది పాకిస్తాన్ సైనికులు భారత భూభాగంలోకి వేయిగజాలు చొచ్చుకు వచ్చి భారత స్థావరంపై కాల్పులు జరిపినట్టు వార్త వచ్చింది.

భారత సైనికులు ఎదురు కాల్పులు జరపగానే వారు పలాయనం చిత్తగించారు.

భారత సైనికులలో జననష్టం సంభవించలేదు. పాకిస్తాన్‌కు ఎంత జననష్టం సంభవించినదీ తెలియదు.

పాకిస్తాన్ సైనికులు ఇంకా కందకాలు తవ్వుతూనే ఉన్నారని, బంకర్లను నిర్మిస్తూనే ఉన్నారని వార్తలువస్తున్నాయి.

పూంచ్ ప్రాంతంలో పాకిస్తాన్ తన బలాన్ని పెంచుకుంటున్నట్టు ఈవార్తల ద్వారా తెలుస్తున్నది.

ఈ చర్యల పట్ల పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇండియా ఆక్షేపణ తెలిపింది.

చౌకదుకాణాలకు మేలిరకం బియ్యం సరఫరా

హైదరాబాద్, సెప్టెంబర్ 1

జనాభాలెక్కల సేకరణసమయంలో పొరపాటున లెక్కకురాకుండా ఉన్నారు. 100లు అంతకులోపు ఆదాయం గలవారికి ఇప్పుడు రోజుకు ఒకకిలో గ్రాము చొప్పున మేలిరకం బియ్యం ఇవ్వాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు చౌకదుకాణాల డీలర్లందరికీ ఆదేశాలు జారీచేసినట్టు పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

శుక్రవారం 4-9-64న మ॥12-30కు విడుదల!

సూపర్ పిక్చర్స్ వారి

షబ్నమ్

మహమూద్, ఎల్. విజయలక్ష్మి, హెలెన్, జీవన్, ముక్రి, షేక్ ముక్తార్

నిర్మాత, దర్శకుడు: అస్సి సంగీతం: ఉషాఖన్నా

అశోక్-మనోహర్ హైదరాబాద్ సికింద్రాబాద్

---శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్---

ఎవరు చెప్పుకున్నా...

"ఏమం డోయ్! ఆదివారం కదా అని ఈసారి క్లబ్బుకి వెళ్ళిపోకండి! చేసే వెలలో టాయిలెట్ సామాన్లు తగ్గించి డబ్బులు ఆదా చేశా

డాక్టర్ చక్రవర్తి

సినిమా కెళ్దాం! ఈ పక్కింటి వాళ్లు ఆ ఎదురింటివాళ్లు... అంతా ఆ సినిమా రెండేసిసార్లు మూడేసిసార్లు చూశారు! అంత మంచి సినిమా ఇంకా చూడలేదని చెప్పుకోటానికి నాకు చాలా సిగ్గుగా వుంది!....."

దీపక్ -హైదరాబాద్



కేంద్ర ప్రభుత్వం నియమించిన మదింపు సంఘ సభ్యులు గత నెల 28వ తేదీన సెక్రటేరియట్ వద్ద సమాచార మంత్రి శ్రీ గురుమూర్తితో చర్చలు జరిపినప్పటి దృశ్యం.

నగరంలో బియ్యం దొరకని పరిస్థితి

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వం వాగ్దానం చేసింది.

టోకు వర్తకుల సంఘం అధీనంలో నిన్నటి రోజున 8200 బస్తాల బియ్యం నిల్వఉన్నవి. నేడు అదనంగా మరి1800 బస్తాలు వారికి అందాయి. సంఘంవారు నిన్నటివరకు 3800 బస్తాలు విక్రయించారు. నేడు వేతనాలరోజు కావడంతో చిల్లరవర్తకులు 2400 బస్తాల బియ్యం నిన్న కొనుగోలు చేశారు. నేడు బియ్యం కొనుగోలుకు వెళ్ళినచిల్లర వర్తకులు నిరాశతో తిరిగి రావలసి వచ్చింది.

చిల్లర వర్తకుల నిరసన

నగరంలోని బియ్యంచిల్లర వర్తకుల సంఖ్యను తగ్గించాలన్న నిర్ణయం పట్ల నిరసన తెలుపుతూ, తరతరాలు తాము వ్యాపారం నిర్వహిస్తున్నామనీ, దాన్ని రద్దుచేసేవిధానాన్ని విరమించవలసిందనీ ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేస్తూ చిల్లర వర్తకుల కాన్ఫరెన్స్ నేడు సమావేశమై తీర్మానించింది.

చిల్లర వర్తకుల సంఖ్యను 200 లేక 150 కి తగ్గించడం ఫలితంగా తమ వ్యాపారం పూర్తిగా దెబ్బతినగలదని, ఈ పరిస్థితి నుండి తమను కాపాడవలసిందని తీర్మానంలో ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

మైదా, జొన్నలు పూర్తిగా అంతర్ధానం

బియ్యం పరిస్థితి యీలా ఉండగా మైదా, జొన్నలు మార్కెట్ లో పూర్తిగా అంతర్ధానమైనవి. కిలోకు రూపాయిపెట్టినా మైదాలభ్యంకావడం లేదు. నిన్న కృష్ణాష్టమి పండుగ రోజున కూడా మైదా లేకుండానే గడుపుకోవలసి వచ్చింది. బీద ప్రజలకు జీవనాధారమైన జొన్నలు మామూలుగా రూపాయికి మూడుకిలోలు లభిస్తుండేవి. నేడవి కొన్ని హోట్లకిలో 76 పైసల వంతున విక్రయిస్తున్నారు.

చౌకధర దుకాణాలలో గోధుమలు అమ్ముతున్నారు. గోధుమధర ఎక్కువ కావడంతో అది వాడేవారు స్వల్పాదాయవర్గాలలోబహు కొద్ది మంది మాత్రమే.

మైదాలభించేలా చేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నసూచనలేమీ లేవు.

చక్కెర సరఫరా ఏర్పాట్లలో అవకతవకలు

గత నెలలోకంటె ఈ నెలలో నగరానికి చక్కెరకోటా హెచ్చించినా అందులో 2600 బస్తాలుచౌకధర దుకాణాలకు కేటాయించారు. స్వల్పాదాయ వర్గాలకు నిర్ణయించిన కోటాపద్ధతిన మొత్తం 1000 బస్తాలే సరిపోతాయి.

అలాంటి పరిస్థితిలో 2600 బస్తాలు ప్రత్యేకవిధానాన్ని కేటాయించింది తెలియడంలేదు.

మిఠాయి వర్తకుల కోటాను 1150 బస్తాలనుండి 500 బస్తాలకు ఈ నెలలో తగ్గించారు.

రామాయంపేట విద్యార్థుల అలజడి

రామాయంపేట, సెప్టెంబర్ 1

హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ సూర్యనారాయణను శంకరంపేట ఉన్నత పాఠశాలకు బదిలీ చేయబడినందున కొందరు విద్యార్థులు సంగారెడ్డిలోనున్న కలెక్టర్‌ను కలుసుకొని మళ్లీవారినే రామాయంపేటకు పంపవలసిందిగా మనవి చేయడానికి వెళ్లినారు. వారివెంటనే గ్రామంలోని పెద్ద అంతా వారిని మరల ఈగ్రామం పంపకూడదని వారు వస్తే అనవసరమైన లందోళనకు హేతువు అవుతుందని కలెక్టరుకు తంతివార్తా పంపినారు. వారిస్థానే శ్రీ జామువా వచ్చి పాఠశాలలో శాంతివంచనగాకురిడా పని ఆరంభించి సాగిస్తూనే ఉన్నారు.

కృష్ణాపరిషత్తులో కోఆప్షన్ సభ్యత్వాలకు కాంగ్రెస్ అభ్యర్థులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 1

కృష్ణాజిల్లా పరిషత్తులో కోఆప్టెడ్ సభ్యులుగా పోటీచేయడానికి ఆరుగురు కాంగ్రెస్ అభ్యర్థులపేర్లను మొన్న సాయంత్రం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బండి తిరుపతయ్య ప్రకటించారు.

శ్రీయుతులు కొల్లి వర సూరయ్య, మండలి వెంకట కృష్ణారావు, కృష్ణదాస్, జి. రాఘవులు, శ్రీమతి ఎం. కస్తూరి, శ్రీమతి ఎస్. అన్నపూర్ణమ్మ.

ఈ జాబితాను రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి దృష్టికంచారని పి.సి.సి. కార్యదర్శి, శాసనసభ్యుడు శ్రీ కె. వెంగళ్‌రావు శ్రీధరపతయ్యకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఈ అభ్యర్థులు ఆగస్టు 28న నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు.

పద్మశాలి సమాజ సేవా సమితి వార్షికోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 1

జవహర్ నగర్, హైదరాబాద్, పద్మశాలి సమాజసేవా సమితి 4వ వార్షికోత్సవం నేడు వర్తకుల ఎడిటర్ శ్రీ పి. వి. రామనర్సయ్య అధ్యక్షతలో జరిగింది. కార్మిక సహకారసమితి, అధ్యక్షులు శ్రీ ఆర్. యం. ఎల్లయ్య, కార్యదర్శి బి. కిష్టయ్య సేవా సమితి కృషిని, ప్రశంసిస్తూ ప్రసంగించారు. కార్యదర్శి నివేదిక, మరికొన్ని ముఖ్య తీర్మానాల ఆమోదానంతరం జరిగిన నూతన ఎన్నికలలో ఈక్రిందివారు నెగ్గినారు. అధ్యక్షులు శ్రీ బలరాం, ఉపాధ్యక్షులు శ్రీ ఏలెల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రామయ్య, సహాయ కార్యదర్శి శ్రీ బి. రాజేశం, వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ గడ్డం రామయ్య, కోశాధ్యక్షులు శ్రీ కె. రాంచంద్రయ్య, సభ్యులుగా శ్రీ దమ్మయ్య, శ్రీ పేముల నారాయణ, శ్రీ జక్క చంద్రయ్య.

నీటిసరఫరాకు ఏటా రూ॥ కోట్ల ఖర్చుతో సమగ్ర పథకం

వరంగల్ రిజర్వాయర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్ సెప్టెంబర్ 1

రాష్ట్రంలో మంచి నీటి సరఫరా సమస్యనుపరిష్కరించడానికి,సాలుకునాలుగైదు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసిందని సుమారు నాలుగు సంవత్సరాలలో యీ పథకం అమలు పూర్తవుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

నాలుగు లక్షల ఐదు వేల రూపాయల వ్యయంతో గోవిందరావుల గుట్ట వద్ద నిర్మించిన, మంచి నీటి సరఫరా రిజర్వాయర్‌కు నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి పైవిధంగా చెప్పారు.

రాష్ట్రంలోని అనేక పట్టణాలలో మంచి నీటి సరఫరాకు ఏర్పాట్లు లేవు. రాష్ట్రంలో ఉన్న 26 వేల గ్రామాలలోను అనేక గ్రామాలకు మంచి నీటి సౌకర్యం లేదు. సాధ్యమైనంత త్వరలో గ్రామాలలోను పట్టణాలలోను మంచినీటి సరఫరా పథకాలను అమలుపరచడానికై ప్రభుత్వం కృషిచేస్తోంది. ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుపరచాలన్నా ప్రభుత్వ కృషికై ప్రజల సహకారం అవసరం అని ముఖ్యమంత్రి అన్నారు. మంచి నీటిని అవసరాల వరకే వినియోగించుకోవాలని, అనవసరంగా వృథా చేయరాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆహార సమస్యనుగూర్చి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో అవసరాలకు మించి ఆహార ధాన్యాలు ఉన్నప్పటికి,ప్రస్తుతం సరఫరా విషయం యిబ్బందుల ఎదుర్కోవలసి వస్తోందని ఆయన అన్నారు. చౌకదుకాణాలకు ఎకువ ఆహార ధాన్యాలను సరఫరా చేయడం ద్వారా, పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం శక్తి కొలది కృషిచేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ తిమ్మాజీ రావు, యీ పథకంపై ఒక వివేదికను సమర్పించారు 60 లక్షల రూపాయల వ్యయంతో, దశల వారీగా అమలు పరుస్తున్న వరంగల్ మంచినీటి సరఫరా పథకం మొదటిదశ యీ రిజర్వాయర్ ను ప్రారంభించడంతో పూర్తయిందని ఆయన అన్నారు. మొదటి దశకు 31 లక్షల, 50 వేల రూపాయలు ఖర్చయినాయి. 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న రెండవదశ యీసంవత్సరాంతానికి పూర్తవుతుంది

మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఎ. బుచ్చయ్య అతిథులకు స్వాగతం చెప్పారు. మున్సిపల్ పరిపాలనా వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. పౌరులకు ఇతోధిక సౌకర్యాలు కల్పించడానికి వరంగల్ మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచవలసిన అవసరాన్ని ఆయన వివరించారు. ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి, పార్లమెంటు సభ్యులు కాకరలీమీర్జా కూడా ప్రసంగించారు. శ్రీ సత్యనారాయణరావు వందన సమర్పణ చేశారు.

కాకతీయ వైద్యకళాశాల నీటి సరఫరా పథకం

ప్రాంతీయ వైద్యవిద్యా మండలి వసుల ఉపసంఘం, నిన్న కాకతీయ వైద్య కళాశాలలో సమావేశమై, కళాశాల నీటి సరఫరా పథకాన్ని అమలు పరచడానికి 20 వేల రూపాయలను మంజూరు చేసింది, ప్రస్తుతం ఉన్న లోటెన్షన్ విద్యుచ్ఛక్తి స్థానే హైటెన్షన్ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికై 50 వేల రూపాయలను మంజూరు చేసింది.

భారత పాక్ సంబంధాల మెరుగుదలకు కాశ్మీర్ సమస్యాపరిష్కారం అవసరం

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సంబంధాలు మెరుగుపడి, వ్యవహారాలునవ్యంగా సాగడం ప్రారంభం కావాలదన్న ఆశాభావాన్ని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నేడు వెలిబుచ్చారు.

కాశ్మీర్ సమస్య న్యాయమైనరీతిలో పరిష్కారం కావలసిఉందనీ, ఈసమస్య పరిష్కారమైన పక్షంలో, పరస్పర సహాయ, సహకారాలు, మైత్రీసంబంధించి కొత్త అధ్యాయం ప్రారంభించడం సాధ్యం కాగలదని అయూబ్ ఖాన్ రేడియో ప్రసంగంలో చెప్పారు.

ఇందువల్ల ఇరుపక్షాలకు ముఖ్యంగా సైన్యంపై అనవసరంగా ఎక్కువ మొత్తం ఖర్చుచేస్తున్న ఇండియా కు విశేషమైన ప్రయోజనం చేకూరగలదని చెబుతూ అట్టి శుభసమయంకొరకుఇరు దేశాలప్రజలు నిరీక్షిస్తున్నారని తాను నిస్సందేహంగా చెప్పగలనని అయూబ్ ఖాన్ అన్నారు.

ఆజాద్ కాశ్మీర్‌లో పాక్ వ్యతిరేక కరపత్రం ప్రచురణకర్త అరెస్టు

రావల్పిండి, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

పాకిస్తాన్ ప్రభుత్వంలో కాశ్మీర్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ "ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వాన్ని తమ అదుపాజ్ఞలలో పెట్టుకున్నదని పేర్కొంటూ ఇటీవల ఒక కరపత్రం ప్రచురించిన బషరాత్ అహమ్మద్ షేక్ అనే వ్యక్తిని పాకిస్తాన్ రక్షణ చట్టం క్రింద గత నెల 15 వ తేదీ అరెస్టు చేసినట్టు ఉర్దూ పత్రికలు వార్త ప్రకటించాయి.

బషరాత్ అహమ్మద్ షేక్ తరతరాలుగా రాజకీయాలతో సంబంధం కలిగిన కాశ్మీరి కుటుంబానికి చెందిన వాడనీ, అతనిని అరెస్టుచేసి ముజాఫర్ బాద్ సమీపంలోని ధులియా సి.ఐ.డి. కేంద్రానికి తీసుకువెళ్ళారనీ, అతనివద్ద నుండి సమాచారం రాబట్టడానికి అనేక విధాలుగా ప్రశ్నిస్తున్నారని ఆ పత్రికలు పేర్కొన్నాయి.

జమ్ము - కాశ్మీర్ రాష్ట్రానికి స్వతంత్ర ప్రతిపత్తి ఏర్పడాలన్న వాదానికి అనుకూలంగా ప్రచారం సాగించాడన్న ఆరోపణపై ముజాఫర్ బాద్ కు చెందిన ముస్తాక్ అహమ్మద్ ఫరూకీఅనే అడ్వొకేటునుకూడా అదే రోజున కస్టడీలోకి తీసుకుని, ధులియా శిబిరంలో నిర్బంధించారని ఇక్కడకు చేరిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ కృష్ణప్ప, బ్రహ్మయ్యలపై కోర్టు ధిక్కార నేరం త్రోసివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1

రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు ఎ. పి. సి. సి. మాజీ అధ్యక్షులు శ్రీ జి. బ్రహ్మయ్య; ఎ. పి. సి. సి ప్రదేశ్ రిటర్నింగు ఆఫీసరు, మైసూర్ రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్పపై కోర్టు ధిక్కార నేరంక్రింద శ్రీ తొట్టాడ చిన్న సత్యనారాయణ. పెట్టిన పిటిషన్‌ను న్యాయ మూర్తులు శ్రీ వెంకటేశం, శ్రీ సత్యనారాయణ రాజుతో కూడిన ఆంధ్రప్రదేశ్ డివిజనల్ బెంచి నేడు కొట్టివేశారు. గౌరవాన్ని అధికారాన్ని నిలబెట్టాలని ప్రతివాదులు-శ్రీ బ్రహ్మయ్య శ్రీ కృష్ణప్ప-చూపిన ఆతృతను, వారు అనుసరించిన ప్రశంసనీయమైన వైఖరిని దృష్టిలో ఉంచుకుని ఎట్టి చర్యకైకొన నవసరం లేదని తాము భావిస్తున్నట్టు న్యాయ మూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

తాను కాంగ్రెస్ పార్టీలో పలుకుబడిగల సభ్యుడనని పిటిషనరీ కోర్టువారికి నివేదించారు. పి. సి. సి. సభ్యుల ఎన్నికలు పూర్తి కాకముందే అధ్యక్షుని ఎన్నికకు తేదీని నిర్ణయించారు. మార్చి 22వ తేదీ ఆదివారం అయ్యింది. అందువల్ల విజయవాడ మున్సిఫ్ కోర్టులో దావావేసి, మార్చి 22 వ తేదీన జరగబోయే ఎన్నికలను తాత్కాలికంగా నిలుపు చేయవలసిందిగా కూడా దరఖాస్తు పెట్టుకున్నట్టు కూడా ఆయన నివేదించారు. 22వ తేదీన జరగవలసిన ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుచేస్తూ జిల్లా మున్సిఫ్ 21వ తేదీన స్టేఉత్తర్వులను జారీచేశారు.

ప్రతివాదులిద్దరికీ కోర్టు ఉత్తర్వులను గూర్చి తెలియజేస్తూతన న్యాయవాదులు "ఎక్స్ ప్రెస్ టెలిగ్రామ్" ఇచ్చారనీ, 21వ తేదీ రాత్రే ఆ టెలిగ్రామ్‌ను పి. సి. సి. కార్యాలయంలో బట్వాడా చేశారని, 22వ తేదీ ఉదయం పత్రికలలో మున్సిఫ్ ఉత్తర్వు సమాచారం ప్రచురింపబడిందనీ, ఐనప్పటికీ ఎన్నికలను 22వ తేదీన జరపడం ద్వారా ప్రతివాదులు కోర్టును ధిక్కరించి ప్రవర్తించారని పిటిషనర్ తెలియచేశారు.

విజయవాడనుండి టెలిగ్రామ్ వచ్చినట్టు తనకు ఎవరూ తెలియచేయని మొదటి ప్రతివాది శ్రీ కృష్ణప్ప కౌంటరీ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కోర్టు నుండి అధికార సమాచారం అందనందువల్ల ఎన్నికలను వాయిదా వేయడం చాంచల్యం కాదని శ్రీ బ్రహ్మయ్య తనకు చెప్పారని, వార్తా పత్రికల సమాచారం అధికార సమాచారం కానందువల్ల తాను ఎన్నికలనుకర్వహించానని కూడా శ్రీ కృష్ణప్ప పేర్కొన్నారు. రెండవ ప్రతివాది శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కూడా యిదేవిధమైన కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశారు.

పిటిషనర్ తరఫున శ్రీయుతులు ఎం. చంద్రమౌళి, సి. అప్పారావు, వి.రామచంద్రరావు, ఎ. శ్రీ రామమూర్తి వాదించారు. మొదటిప్రతివాది తరఫున శ్రీ కె. వి. రాఘవరెడ్డి, టి. వేణుగోపాలరెడ్డి, రెండవ ప్రతివాది తరఫున కె. జయచంద్రరెడ్డి, వి. జాలముకుందరెడ్డి, వి. రాజగోపాలరెడ్డి హాజరైనారు.

అమెరికాలో తక్కువ ధరకు ఆహారం సరఫరాకు శాసనం

వాషింగ్టన్, సెప్టెంబర్ 1 (రాయిటర్)

ఆహార పదార్థాల సరఫరాకు కూపన్లు జారీ చేయడానికి ఉద్దేశించిన శాసనంపై అమెరికా అధ్యక్షుడు జాన్సన్ గతరాత్రి సంతకం చేసారు.

దారిద్ర్య నిర్మూలనకు ఇది ఎంతో ఉపయుక్తమైన మార్గమని ఆయన అన్నారు.

ఈ శాసనం ప్రకారం అవసరం ఉన్నవారు 10 డాలర్ల విలువగల ఆహార పదార్థాల కూపన్లను ఆరు డాలర్లకే కొనుగోలు చేసుకోవచ్చు.

పేదవారికి ఆహార పదార్థాలను తక్కువ ధరకు లభింప చేయడంవల్ల వచ్చే సంవత్సరం రెండున్నరకోట్ల డాలర్ల వ్యయం అవుతుంది. చివరకు 40 లక్షల కుటుంబాలకు వర్తింపచేస్తు ఈ పథకాన్ని విస్తరిస్తారు. అప్పటికి 98 కోట్ల డాలర్లు వ్యయమవుతుంది.

టైప్‌రైటర్ చోరీకేసులో నిందితుల విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1

నగర 3వ మెజిస్ట్రేట్ శ్రీ వి. ఎ. యాదగిరిరావు. సేల్స్‌టాక్స్‌అప్పిలెట్ ట్రిబ్యునల్ (హైదరాబాద్) చప్రాసీ, ఆలిండియా రేడియో స్టేషన్ లోని టైప్‌రైటర్ గుమాస్తాలపై చేసిన చోరీ ఆరోపణలను విన్న విచారించి అలి రుజువు కాలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ వారి విడుదలకు ఉత్తర్వులు జారీ చేసారు.

సేల్స్‌టాక్స్ అప్పిలెట్ ట్రిబ్యునల్ చప్రాసీ కె. నర్సయ్య, తన కార్యాలయంనుండి ఒక టైప్‌రైటర్‌ను ఆలిండియా రేడియో స్టేషన్ గుమాస్తా కె. శేషయ్య తోడ్పాటులో అపహరించి దానిని ఒక రుణదాతవద్ద 250 రూపాయలకు తాకట్టుపెట్టినట్టు పోలీసుస్టేషన్‌లో పేర్కొన బడినది.

ఈ ఇద్దరిపై పోలీసుస్టేషన్ లో చేసిన ఆరోపణలు రుజువుకాలేదన్న అభిప్రాయాన్ని మేజిస్ట్రేట్ వెల్లడిస్తూ వారిద్దరి విడుదలకుఉత్తరువులుఇచ్చారు.

జాతి విచక్షణా విధానం పట్ల ఆస్ట్రేలియా రేవు కార్మికుల నిరసన

సిడ్నీ, సెప్టెంబర్ (రాయిటర్)

రక్షణాత్మకమైన అనుసరిస్తున్న జాతి విచక్షణా విధానంపట్ల నిరసనప్రకటించే నిమిత్తం, సిడ్నీ, మెల్‌బోర్ రేవులలో 7,500 కార్మికులు నేటి ఉదయం నుండి 12 గంటలసేపు సమ్మె చేస్తున్నారు.

చేగుంటలో కలరా

చేగుంట, సెప్టెంబర్ 1

చేగుంట గ్రామంలో కలరావల్ల 8 మంది చనిపోయినారు. పంచాయతీ కమిటీ సర్పంచ్ సభ్యులు గ్రామములోని వారందరికి కలరా టీకాలు, మందులు ఇప్పించుటకు శ్రద్ధతో సేవ చేసిరి. బిజ్నాపల్లి బ్లాక్ సమితి బి.డి.ఓ. ఈ విషయము తెలుపగానే హెల్త్ సెంటర్ పాలెం డాక్టర్ సిబ్బందిని ఈ గ్రామానికి పంపి సహాయపడ్డారు.

ఎమ్. ఎస్. రౌండ్స్ ఫ్లాట్ ఆంగిల్స్ స్క్వేర్స్ మొదలైన వాటిలో

మీ అవసరాలన్నిటికీ మాతో సంప్రదించండి

ఎ. పి. జె. ప్రయివేట్ లిమిటెడ్

కుమ్ హారీ

దుర్గ్ జిల్లా, మధ్యప్రదేశ్

టెలిఫోన్ నెం॥ 24, కుమ్‌హారీ (వయా) రాయ్‌పూర్

త్వరపడండి! త్వరపడండి!

ప్రప్రథమంగా 10 నుండి 50% వరకు తగ్గింపు అమ్మకం

బెనారస్, బెంగుళూరు, కంచి, ఆర్ణి, ధర్మవరం

సిల్కు మరియు చేనేత చీరలు

మదూరిరాజయ్యగారికృష్ణయ్య

గద్వాల షాపు

జనరల్ బజార్ సికింద్రాబాద్

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి!

(BAP)

కన్నులకు కట్టినవు ప్రేమగంతలు— కన్నెమనసు ఆడినది దొరుకుమూతలు!

వసంత॥ హైదరాబాద్ పారడైజ్: సికిందరాబాద్

డబ్లిన్ వారి

దాగుడుమూతలు

నిర్మాత డి. నారాయణం దళపతి ఆదుర్తి సుబ్బారావు

శ్రీ ఫిలిమ్స్

అటల సమయాలు: 2-30, 6-15, 9-30

అడ్వాన్స్‌బుకింగు నేటినుంచి ఆరంభమవుతుంది!

ఆశాభంగం పొందకుండా వెంటనే మీ సీటును రిజర్వు చేసుకోండి

ఎస్. డి. నారంగ్ సమర్పించు

* షెహనాయ్ *

(ఈస్ట్‌మన్‌కలర్)

విశ్వజీత్, రాజశ్రీ, జానీవాకర్, ప్రవీణ్ చౌదరి, రెహమాన్, నిరూపరాయ్, చాంద్ ఉస్మానీ, లీలా చిట్నీస్, హనీఇరాని.

నిర్మాత, దర్శకుడు: ఎస్. డి. నారంగ్ సంగీతం: రవి

శుక్రవారం 4-9-64న మ॥ 12-15కు విడుదల!

రాయల్-హైదరాబాద్ నటరాజ్-సికిందరాబాద్

శుక్ర, శని, ఆదివారాలలో 4ఆటలు: 12-15,3-15,6-15,9-30

అడ్వాన్స్ బుకింగు 11-00 గంటలనుంచి 1-00 మధ్య, తిరిగి ఆటల సమయాలలోను గలదు

రఘువీర్ చిత్రమందిర్ - వర్మని గుల్జార్ - వీరర్

-ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్-

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press. 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.